teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు ...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 02 | సంచిక : 338 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శుక్రవారం | 22 మార్చి 2024 | పేజీలు : 08 | వెల ‘5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## ఉచిత హామీలపై నిషేధం విధించాలంటూ సుప్రీం కోర్టులో ప్రజా వ్యాజ్యం

విచారణకు అంగీకరించిన సుప్రీంకోర్టు

ఇది చాలా ముఖ్యమైన విషయం : త్రిసభ్య ధర్మాసనం

.. వివరాలు 2లో







# లిక్కర్ స్కాంలో ఢిల్లీ సీఎం అరెస్ట్

## కేజ్రీవాల్ అభ్యర్థనను తోసిపుచ్చిన హైకోర్ట్ ధర్మాసనం

- ఢిల్లీలో హైటెన్షన్.. భారీగా మోహరించిన పోలీసులు
- అదుపులోకి తీసుకున్న ఈడీ కార్యాలయానికి తరలింపు
- సీఎం రాజీనామా చేయాలని భాజపా డిమాండ్
- అవసరమైతే జైలునుంచే ప్రభుత్వాన్ని నడుపుతారు : మంత్రి ఆతిశీ
- కేజ్రీవాల్ అరెస్ట్ ను ఖండిస్తున్న ఆప్ నేతలు, విపక్షాలు

ఢిల్లీ స్కాంతో ముడిపడిన మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) వేగం పెంచింది. ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌ను గురువారం రాత్రి ఆయన అధికార నివాసంలో అరెస్టు చేసింది. అంతకుముందు అక్కడ సోదాలు నిర్వహించడంతో పాటు కేజ్రీవాల్‌ను ఈడీ అధికారులు ప్రశ్నించారు. అనంతరం అదుపులోకి తీసుకుని ఢిల్లీలోని ఈడీ ప్రధాన కార్యాలయానికి తరలించారు.



న్యూ ఢిల్లీ, మార్చి 21 (తీన్మార్ న్యూస్): లోక్‌సభ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో దర్యాప్తు సంస్థ చేపట్టిన ఈ చర్యను ఆప్ నేతలతో పాటు విపక్షాలు తీవ్రంగా ఖండించాయి. కేజ్రీవాల్ ఇంటికి ఈడీ అధికారుల బృందం చేరుకున్నప్పుడు

మిగతా 2 లో

## సీఎం పదవిపై మంత్రి పొంగులేటి కీలక వ్యాఖ్యలు

రోజూ సీఎం రేవంత్ రెడ్డి వెంట ఉంటే నెంబర్-2 ఎలా అవుతాను?

సచివాలయంలో మీడియాతో పొంగులేటి చిట్‌చాట్




.. వివరాలు 2లో

## కాంగ్రెస్, బీఆర్ఎస్ లు మాదిగలకు సీట్లు కేటాయింపులో అన్యాయం

పార్టీలపై ఎమ్మార్పీఎస్ చీఫ్ మందకృష్ణ మాదిగ ఫైర్

బీజేపీకే మా మద్దతు అంటూ స్పష్టం చేసిన మందకృష్ణ



.. వివరాలు 2లో



సమస్యలు విన్నవించుకునే అవకాశం దొరకదా..?

దరఖాస్తులు, పిర్యాదులు తీసుకునేవారే లేరు..?

సమాచారం కావాలంటే చెప్పే వాళ్ళు లేరు..!

ఆశ్చర్యానికి గురిచేస్తున్న.. ఓ సామాజిక కార్యకర్త వినూత్న ఆలోచన

## అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్

# ఖాళీ కుర్చీకి దరఖాస్తు

### మహాభాగ్యమవుతున్న పెద్ద మేడం దర్శనం

హనుమకొండ, మార్చి 21 (తీన్మార్ న్యూస్): గురువారం హనుమకొండ జిల్లా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ కార్యాలయంలో దరఖాస్తు తీసుకునేందుకు సంబంధిత ఉద్యోగులు లేకపోవడంతో ఓ సామాజిక కార్యకర్త వినూత్నంగా అలోచించి ఆ కార్యాలయ పెద్ద మేడం కుర్చీకి దరఖాస్తు అందజేయడం జరిగింది. వివరాలను పరిశీలిస్తే.. గత కొద్ది రోజులుగా ఆహార కల్తీ సంబంధిత సమస్యల గురించి విన్నవించుకుందామని కార్యాలయం చుట్టూ కాళ్ళు అరిగేలా తిరిగినప్పటికీ పెద్ద మేడం అందుబాటులో ఉండడం లేదని

మిగతా 2 లో





# పరకాల తహసీల్దార్ కార్యాలయంలో స.హ చట్టం..?

చట్టం అమలులో పౌరసమాచార అధికారుల బాధ్యత..!

స.హ చట్టాన్ని అమలుపరుచాలని కోరిన ఆర్టిఐ ఆక్టివిస్ట్ రెడ్డి శేఖర్

పరకాల, మార్చి 21 (తీన్మార్ న్యూస్): గురువారం సమాచార హక్కు చట్టం సంరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రెడ్డి శేఖర్ హన్మకొండ జిల్లా పరకాల మండల కేంద్రంలోని మండల రెవిన్యూ కార్యాలయంలో సమాచార హక్కు చట్టానికి, చట్టబద్ధతకు అనుగుణంగా అమలు జరగడం లేదని ఓ ప్రకటనలో తెలియజేయడం జరిగింది. ఈ కార్యాలయ పరిసరాలలో RTI act 2005 చట్టబద్దత పొందిన 120 రోజులలో సెక్షన్ 4, సెక్షన్ 5మరియు సబ్ సెక్షన్స్ అలాగే చట్టంలోని ఇతర

మిగతా 2 లో



## మే24న జరగనున్న పాలిసెట్ పరీక్ష

ప్రకటన ద్వారా తెలిపిన టెక్నికల్ ఎడ్యుకేషన్ బోర్డు సెక్రటరీ పుల్లయ్య




.. వివరాలు 2లో

## అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకుంటాం




వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

వడగళ్ల వాన వల్ల పంటల నష్టాన్ని అంచనా వేయాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ

2


## ఎన్నికల ప్రవర్తనా నియమావళి సమర్థవంతంగా అమలు చేయాలి

### అధికారులను ఆదేశించిన సీఎస్ శాంతి కుమారి

హైదరాబాద్, మార్చి 21 (తీన్మార్ న్యూస్): లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి సమర్థవంతంగా అమలు చేయడానికి వివిధ శాఖలు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుపై గురువారం సచివాలయంలో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. పోలీస్, ఎక్సైజ్, వాణిజ్య పన్నులు, అటవీ, రెవెన్యూ, రవాణా తదితర శాఖల ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్

మిగతా 2 లో






## పతంజలి తప్పుడు ప్రకటనల కేసులో సుప్రీంకోర్టు ఆగ్రహం

తప్పుదారి పట్టించే ప్రకటనలు చేసినందుకు పతంజలికి కోర్టు నోటీసు జారీ

కోర్టుకు బేషరతుగా క్షమాపణలు చెప్పిన పతంజలి కంపెనీ

.. వివరాలు 2లో

## పరకాల తహసీల్దార్ కార్యాలయంలో స.హ చట్టం..?

### మొదటి పేజీ తరువాయి

నిబంధనలనుసరించి ప్రజా సమాచారార్థం ఏర్పాటు చేయాల్సిన మరియు ఉచితంగా బహిర్గతం చేయాల్సిన బోర్డులు, పట్టికలు, వివరాలు, సమాచారం ఇప్పటి వరకు కూడా ఏర్పాటు చేయలేదని.. అందుకుగాను పరకాల మండల కేంద్రంలోని మండల రెవెన్యూ కార్యాలయంలో చట్టభద్ధమైన అంశాల ఉచిత బహిర్గతంకి గాను.. పౌరులకు సమాచారార్థం చట్టానికి లోబడి బాధ్యతలకు లోబడి సమాచారాన్ని, వివరాలను ప్రదర్శించాలని సమాచార హక్కు చట్టం 2005 ద్వారా కోరడం జరిగిందని రెడ్డి శేఖర్ తెలియజేశారు.

## సీఎం పదవిపై మంత్రి పొంగులేటి కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్, మార్చి 21 (తీన్మార్ న్యూస్): ముఖ్యమంత్రి పదవిపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. గురువారం సచివాలయంలో మీడియా ప్రతినిధులతో పొంగులేటి చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పళ్ళు ఉన్న చెట్లకే రాళ్ల దెబ్బలు తగులుతాయని నా దగ్గర పండ్లు ఉన్నాయని అందుకే తనపై రాళ్లు విసురుతున్నారని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్‌లో నెంబర్-2 మీరేనా, నెక్ట్స్ సీఎం మీరే అంటూ వార్తలు వినిపిస్తున్నాయి అంటూ మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు మంత్రి బదులిచ్చారు. రోజూ సీఎం రేవంత్ రెడ్డి వెంట ఉంటే నెంబర్-2 ఎలా అవుతాను. కాంగ్రెస్ పార్టీలో నేను చాలా జూనియర్‌ని. ఎవరికి తోచిన విధంగా వాళ్లు వార్తలు రాసుకుంటున్నారు. నేను ముఖ్యమంత్రి కావాలనుకుంటే అది బుద్ధి తక్కువే అవుతుంది. హైకమాండ్ కూడా నేను సీఎం కావాలంటే కొన్ని ఈక్వేషన్స్ చూస్తుంది. అయినా నేను సీఎం కావాలని అనుకోవట్లేదు. ఆ ఆలోచన కూడా నాకు లేదు' అని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. 'రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో 11 స్థానాల్లో గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. మూడు సీట్లలో పోటా పోటీ ఉంటుంది. బీజేపీ రెండు ఎంపీ సీట్లు గెలుస్తుంది. బీఆర్ఎస్ ఒకటి గెలిచే చాన్సుంది అని పొంగులేటి షాకింగ్ కామెంట్స్ చేశారు.

## కాంగ్రెస్, బీఆర్ఎస్ లు మాదిగలకు సీట్లు కేటాయింపులో అన్యాయం

తెలంగాణ బ్యూరో, మార్చి 21 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మాదిగలకు సీట్లు కేటాయించడంలో అన్యాయం చేశాయని ఎమ్మార్పీఎస్ చీఫ్ మందకృష్ణ మాదిగ ఫైర్ అయ్యారు. ఇవాళ ఆయన సోమాజీగూడ ప్రెస్ క్లబ్‌లో మీడియాతో మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో రాజకీయ పార్టీలు మాదిగల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలలో మాదిగలకు భవిష్యత్తు లేదన్నారు. ఆ పార్టీలో మాదిగలకు ఎంపీ సీట్లు కేటాయించడంలో అన్యాయం చేసిందన్నారు. బీజేపీ పార్టీ మాదిగలకు రెండు సీట్లు కేటయించిందని తెలిపారు. బీజేపీ మాదిగలకు అనుకూలంగా ఉందని, అందుకే బీజేపీకే మా మద్దతు అని స్పష్టం చేశారు. బీజేపీని గెలిపించడానికి సర్వశక్తుల ప్రయత్నిస్తామని చెప్పారు. బీజేపీకి పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు వేసి.. ప్రధాని మోడీకి, బీజేపీ స్టేట్ చీఫ్ కిషన్ రెడ్డికి అండగా నిలబడతామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగలకు అన్యాయం చేస్తున్నాడని మందకృష్ణ మాదిగ మండిపడ్డారు. మాదిగల తరపున మాట్లాడితే.. మాలలు తన సీఎం కుర్చీకి ఎసరు పెడ్తారని ఆయనకు భయం పట్టుకుందన్నారు. నాగర్ కర్నూల్‌లో కాంగ్రెస్ సీనియర్ నేత సంపత్‌కు టికెట్ రాకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. మాల సామాజిక వర్గానికి కాంగ్రెస్‌లో గాడ్ ఫాదర్లు ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ అగ్రనేత మల్లిఖార్జున ఖర్గే మాల సామాజిక వర్గం, కానీ మాదిగలకు కాంగ్రెస్ పార్టీలో గాడ్ ఫాదర్ లేరని అన్నారు.

## మే24న జరగనున్న పాలిసెట్ పరీక్ష

హైదరాబాద్, మార్చి 21 (తీన్మార్ న్యూస్): లోక్ సభ ఎన్నికల ఎఫెక్ట్ పాలిసెట్-2024 ఎగ్జామ్ పై పడింది. మే17న నిర్వహించాల్సిన పాలిసెట్ పరీక్షలను మే24న పెడ్తామని టెక్నికల్ ఎడ్యుకేషన్ బోర్డు సెక్రటరీ పుల్లయ్య ప్రకటించారు. కాగా, ఫిబ్రవరి 15 నుంచి అప్లికేషన్ల ప్రక్రియ ప్రారంభం కాగా, బుధవారం సాయంత్రం వరకూ 20వేల వరకూ దరఖాస్తులు అందాయి. ఏప్రిల్ 22 వరకూ అప్లై చేసుకునేందుకు అవకాశం ఉంది. టెన్త్ పరీక్షలు పూర్తయితే, దరఖాస్తులు పెరుగుతాయని అధికారులు చెప్తున్నారు. గతేడాది పాలిసెట్ కు లక్షన్నర దరఖాస్తులు వచ్చాయి.

## అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

తెలంగాణ బ్యూరో, మార్చి 21 (తీన్మార్ న్యూస్): ఇటీవల రాష్ట్రంలో అకాల వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోయిన విషయం తెలిసిందే.. కాగా అకాల వర్షాల కారణంగా పంటలు నష్టపోయిన రైతులను తెలంగాణ ప్రభుత్వం ఆదుకుంటుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో వడగళ్ల వాన వల్ల పంటలకు జరిగిన నష్టాన్ని అంచనా వేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారని తెలిపారు. రైతులకు సహాయం చేయడంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని పేర్కొంటూ, ప్రధాన ప్రతిపక్షం భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) విమర్శలను మంత్రి తోసిపుచ్చారు. పదేళ్ల పాలనలో రైతులను మోసం చేసిన బీఆర్ఎస్ నేతలు రైతుల సంక్షేమం కోసం పాటుపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల అధికారంలో ఉన్న రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీలు అందించలేదని, ఒక్కసారి మాత్రమే అది కూడా ఎన్నికల ముందు అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు రూ.150 కోట్ల పరిహారం అందించిందన్నారు. ప్రభుత్వం ఉత్తర్వులు మాత్రమే జారీ చేసిందని, నిధులు విడుదల చేయలేదన్నారు. కాగా, తెలంగాణ ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నా రెడ్డి మాట్లాడుతూ.. నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ప్రభుత్వం నిర్ణయించిందని, నష్టాల వివరాలను అందజేయాలని అధికారులను ముఖ్యమంత్రి కోరారు. తొమ్మిది జిల్లాల్లో రైతులు నష్టపోయారని చిన్నారెడ్డి తెలిపారు. కామారెడ్డి జిల్లా అకాల వర్షాలు, వడగళ్ల వానలకు అతలాకుతలమైంది. మాజీ మంత్రి కెటి రామారావు, నిరంజన్‌రెడ్డిలకు వేరే పని లేకుండా పోయిందని, ప్రభుత్వంపై విమర్శలు చేయడం తప్ప మరో పని లేదన్నారు. అంతకుముందు అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతుల కష్టాలను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోలేదని కేటీఆర్ మండిపడ్డారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్నవారు ఢిల్లీ చుట్టూ తిరుగుతున్నారని, పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.10వేలు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## ఎన్నికల ప్రవర్తనా నియమావళి సమర్థవంతంగా అమలు చేయాలి

### మొదటి పేజీ తరువాయి

మాట్లాడుతూ రాష్ట్రంలో ఇటీవల జరిగిన శాసన సభ ఎన్నికల్లో ఏవిధంగానైతే పని చేశారో అదే స్ఫూర్తితో రానున్న లోక్‌సభ ఎన్నికల నిర్వహణలోనూ మరింత సమర్థవంతంగా పని చేయాలని సూచించారు. రాష్ట్రంలో సరిహద్దు రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ సరిహద్దులలో ప్రత్యేకంగా చెక్ పోస్టులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. చెక్‌పోస్టుల వద్ద పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల నిర్వహణ, ప్రవర్తనా నియమావళి అమలుపై అన్ని ప్రధాన శాఖల్లో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేశామని తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటికీ వివిధ శాఖల ద్వారా చెక్ పోస్టులను ఏర్పాటు చేశామని వెల్లడించారు. వీటిలో పోలీస్ శాఖ ద్వారా 444 చెక్ పోస్టులుండగా, 9 అంతర్ రాష్ట్ర చెక్ పోస్టులున్నాయని తెలిపారు. ఇప్పటివరకు పోలీసుల తనిఖీల్లో రా రూ. 10 కోట్లు పట్టుబడ్డాయన్నారు. లైసెన్స్ లేని ఆయుధాలు, పేలుడు పదార్థాలు, జిలెటిన్ స్టిక్స్, బంగారాన్ని కూడా స్వాదీన పర్చుకున్నామని తెలిపారు. రవాణా శాఖ ద్వారా 15 చెక్ పోస్టులు, 52 ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలను ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ చెక్ పోస్టులు 24 గంటలు పనిచేస్తాయని తెలిపారు. రవాణా శాఖ బృందాలు జరిపిన తనిఖీల్లో రూ. 34 .31 లక్షలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. వాణిజ్య పన్నుల శాఖ ద్వారా 16 అంతర్ రాష్ట్ర చెక్ పోస్టులను ఏర్పాటు చేయడం తోపాటు 31 స్ట్రాటెజిక్ పాయింట్లపై ప్రత్యేక నిఘా పెట్టామన్నారు. వీటితోపాటు, ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు వివిధ వస్తువులను పంచేందుకు అవకాశమున్న 25 గోదాములను గుర్తించి వాటిపై ప్రత్యేక నిఘా ఉంచామని వెల్లడించారు. వీటితోపాటు 141 గోదాములు, 912 వివిధ వస్తువుల తయారీ గోదాములపై కూడా నిఘా ఉంచామని పేర్కొన్నారు.

## పతంజలి తప్పుడు ప్రకటనల కేసులో సుప్రీంకోర్టు ఆగ్రహం

తీన్మార్ న్యూస్ డెస్క్, మార్చి 21 (తీన్మార్ న్యూస్): తప్పుడు ప్రకటనల కేసులో కోర్టుకు సమాధానం చెప్పాలంటూ పతంజలి ఆయుర్వేదాన్ని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఆదేశించిన తరుణంలో కంపెనీ కీలక ప్రకటన చేసింది. సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేయడంతో పాటు బేషరతుగా క్షమాపణలు చెప్పింది. భవిష్యత్తులో మళ్లీ ఇలాంటి తప్పు చేయబోనని కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ ఆచార్య బాలకృష్ణ అన్నారు. బాబా రామ్‌దేవ్‌తో పాటు ఆచార్య బాలకృష్ణలు ఏప్రిల్ 2న స్వయంగా హాజరు కావాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఆదేశాలు ఉన్నప్పటికీ తప్పుదారి పట్టించే ప్రకటనలు చేసినందుకు కోర్టు నోటీసు జారీ చేసింది. గతంలో జారీ చేసిన నోటీసులకు పతంజలి ఆయుర్వేదం ఎండీ ఆచార్య బాలకృష్ణ సమాధానం ఇవ్వకపోవడంపై జస్టిస్ హిమా కోహ్లీ, జస్టిస్ అహ్సానుద్దీన్ అమానుల్లా ధర్మాసనం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. కోర్టుకు ఇచ్చిన హామీని ప్రాథమికంగా ఉల్లంఘించినందుకు ఆయనపై ధిక్కార చర్యలు ఎందుకు ప్రారంభించకూడదని ప్రశ్నించింది. కొవిడ్ టీకాతో పాటు మెడిసిన్ల కు వ్యతిరేకంగా రామ్‌దేవ్ ప్రచారం నిర్వహిస్తున్నారని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) ఆరోపించింది.

# అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ ఖాళీ కుర్చీకి దరఖాస్తు






### మొదటి పేజీ తరువాయి

బహుజన సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మారపల్లి క్రాంతి కుమార్ తెలిపారు. కనీసం ఈ రోజైనా (గురువారం) వస్తారేమో అనుకొని కార్యాలయానికి వెళ్తే ఈరోజు కూడా కుర్చీలు కాళీగా ఉండడంతో అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ ఖాళీ కుర్చీకి సమస్యలపై వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ప్రజలను అనారోగ్యానికి గురి చేసే కల్తీ పదార్థాల నియత్ర, మరియు ఆహార పదార్థాల పరిశుభ్రతలకు సంబంధించి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ.. తప్పు చేసిన వారిపై కఠినంగా వ్యవహరించాల్సిన అధికారులు ప్రజల ఆరోగ్యాలను కాపాడవలసిన అధికారులు ఇలా ప్రజలకు అందుబాటులో లేకపోవడం పట్ల చాలా నిరాశను వ్యక్తం చేశారు క్రాంతికుమార్. కాబట్టి ఇప్పటికైనా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి కార్యాలయానికి వచ్చిన సమస్యలపై తక్షణమే విచారణ జరిపించి సత్వర చర్యలు తీసుకొని ప్రజల ఆరోగ్యాలకు కల్తీ ఆహార పదార్థాల నుండి రక్షణగా ఉండాలని వారు కోరారు. అనంతరం పెద్ద మేడంకు (అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్) ఇవ్వాల్సిన వినతిపత్రాన్ని పెద్ద మేడం (%ఖాళీజ%) లేకపోవడంతో పోస్టఫీస్ ద్వారా పోస్ట్ చేసినట్లు క్రాంతికుమార్ తెలియచేశారు. అనంతరం అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ కార్యాలయ పరిధిలోని ఉద్యోగుల బాధ్యతాయ-ుతమైన వ్యవహారాలను మరియు దాడుల సమాచారం కోసం సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేయబోగా.. పీఐఓ కానీ.. ఏపీఐఓలు కూడా లేకపోవడం, కాల్ చేస్తే స్పందించకపోవడం విధులపట్ల వారి నిర్లక్యానికి నిదర్శనమని అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. కార్యాలయంలో ఇన్వార్డ్ మరియు జూనియర్ అసిస్టెంట్ బాద్యులు (ఏపీఐఓ) కూడా లేకపోవడంతో అక్కడే ఉన్న ఒకే ఒక ఉద్యోగి సీనియర్ అసిస్టెంట్ కి ఇవ్వగా మొదట నిరాకరించినా.. తర్వాత పీఐఓ మొబైల్ వాయిస్ కమాండ్ తో తీసుకోవడం జరిగిందని.. ఈ సందర్భంగా కార్యాలయంలో దరఖాస్తులు తీసుకునే వారు లేరు.. పిర్యాదులు తీసుకునే వారు లేరు అని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ కార్యాలయం హన్మకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ, కలెక్టరేట్ సముదాయ భవనంలోనే ఉన్నా.. అధికారుల హాజరుపై కానీ.. అధికారుల సమయపాలనలపై కానీ.. కార్యాలయాల తనిఖీలు కానీ చేయడం లేదా అంటూ ఉన్నతాధికారులను ప్రశ్నించారు. ప్రజాపాలన అంటే ప్రజలకు అందుబాటులో ఉండకుండా ఉండడమేనా అంటూ ఆవేదన వ్యక్తం చేశారు క్రాంతికుమార్. జిల్లా కలెక్టర్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ కార్యాలయంపై ప్రత్యేక దృష్టి సారించాలని విధులు బాధ్యతల పట్ల నిర్లక్ష్య వైఖరిపై విచారణతో తగు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా బహుజన సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మారపల్లి క్రాంతి కుమార్ కోరుతున్నట్లు తెలిపారు.

## లిక్కర్ స్కాంలో ఢిల్లీ సీఎం అరెస్ట్



### మొదటి పేజీ తరువాయి

ఒక దశలో తీవ్ర ఉద్రిక్తత ఏర్పడింది. ఆప్ కార్యకర్తలు, మద్దతుదారులు పెద్ద సంఖ్యలో అక్కడికి తరలివచ్చారు. ఈడీ కార్యాలయానికి వెళ్లే దారులన్నింటినీ ఢిల్లీ పోలీసులు మూసివేశారు. కీలక పలు ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. నైతిక బాధ్యత వహిస్తూ సీఎం పదవికి కేజ్రీవాల్ రాజీనామా చేయాలని భాజపా డిమాండ్ చేయగా అరెస్టయినప్పటికీ ఆయనే సీఎంగా కొనసాగుతారని ఆప్ నేత, దిల్లీ మంత్రి ఆతిశీ ప్రకటించారు. అవసరమైతే జైలునుంచే ప్రభుత్వాన్ని నడుపుతారని అన్నారు. దిల్లీ మద్యం కేసులో ఇప్పటివరకు 16 మందిని ఈడీ అరెస్టు చేసింది. ఈ కేసు అభియోగ పత్రాల్లో పలుమార్లు కేజ్రీవాల్ పేరును ప్రస్తావించింది. విచారణకు హాజరుకావాలని ఈడీ 9సార్లు సమన్లు జారీ చేసినప్పటికీ నిరాకరించిన కేజ్రీవాల్ అరెస్టు నుంచి రక్షణ కల్పించాలని హైకోర్టును ఆశ్రయించారు. ఆయన అభ్యర్థనను జస్టిస్ సురేశ్‌కుమార్ కైత్, జస్టిస్ మనోజ్ జైన్‌లతో కూడిన ధర్మాసనం తోసిపుచ్చింది. కేజ్రీవాల్ పిటిషన్‌పై ఈడీని వివరణ కోరింది. తదుపరి విచారణను ఏప్రిల్ 22కి వాయిదా వేసింది. ఆ తర్వాత గంటల వ్యవధిలోనే ఈడీ అధికారుల బృందం సెర్చ్ వారెంట్‌తో కేజ్రీవాల్ నివాసానికి వెళ్లడం, సోదాలు చేయడం, ప్రశ్నించి ఆయనను అదుపులోకి తీసుకోవడం వెంటవెంటనే జరిగిపోయాయి. ఇదే కేసులో గత వారం భారాస నేత కవితను ఈడీ అరెస్టు చేసింది. దిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి సిసోదియా, ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ జైల్లో ఉన్నారు. గురువారం నాటి సోదాల్లో కేజ్రీవాల్ నివాసంలో కేసుకు సంబంధించిన ఆధారాలేమీ లభించలేదని, రూ.70వేలు ఇంట్లో ఉండగా ఆ మొత్తాన్ని ఈడీ అధికారులు తమకు అప్పగించారని ఆప్ నేత సౌరభ్ భరద్వాజ్ తెలిపారు. కేజ్రీవాల్ సెల్‌ఫోన్‌ను దర్యాప్తు అధికారులు తీసేసుకున్నారన్నారు. అరెస్టును వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా భాజపా కార్యాలయాల ఎదుట నిరసనలకు ఆప్ పిలుపునిచ్చింది.

**సుప్రీంకోర్టులో కేజ్రీవాల్‌ను పిటిషన్**

అరెస్టు నుంచి రక్షణ కల్పించలేమని హైకోర్టు స్పష్టం చేసిన వెంటనే కేజ్రీవాల్ తరపు న్యాయవాదుల బృందం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ అంశాన్ని అత్యవసర జాబితాలో చేర్చి విచారణ జరిపించేందుకు ప్రయత్నిస్తుండగానే ఈడీ అధికారులు ఆయనను అరెస్టు చేశారు. దీంతో న్యాయవాదులు గురువారం రాత్రి సుప్రీంకోర్టు రిజిస్ట్రార్ ఇంటికి వెళ్లి వెంటనే విచారణ జరపటం కోసం విజ్ఞప్తి చేశారు. అయితే, ప్రత్యేక ధర్మాసనాన్ని ఏర్పాటు చేసేందుకు సమ్మతించలేదని తెలిసింది. వారి పిటిషన్ శుక్రవారం విచారణకు వచ్చే అవకాశం ఉంది.

## ఉచిత హామీలపై నిషేధం విధించాలంటూ సుప్రీం కోర్టులో ప్రజా వ్యాజ్యం

ఢిల్లీ, మార్చి 21 (తీన్మార్ న్యూస్): రాజకీయ పార్టీలు ప్రకటిస్తున్న అసంబద్ధ ఉచిత హామీలపై నిషేధం విధించాలంటూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్)పై విచారణ జరిపేందుకు సుప్రీంకోర్టు అంగీకరించింది. ఈ పిటిషన్ గురించి మేం మాట్లాడుకున్నాం. ఇది చాలా ముఖ్యమైన విషయం. దీన్ని గురువారం జాబితాలో ప్రస్తావిస్తాం అని నిన్నటి రోజు బుధవారం ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం పేర్కొంది. వచ్చే నెల 19 నుంచి సార్వత్రిక ఎన్నికలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఈ పిల్‌ను న్యాయస్థానం విచారణకు స్వీకరించడం ప్రాధాన్యత సంతరించుకుంది. పిల్‌లో న్యాయవాది అశ్వినీ ఉపాధ్యాయ్.. రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రకటించే ఉచిత హామీలపై నిషేధం విధించాలని కోరారు. ఉచితాలు రాజ్యాంగ విరుద్ధమని, వీటిని నిరోధించేందుకు చర్యలు తీసుకొనేలా ఎన్నికల సంఘాన్ని ఆదేశించాలని అభ్యర్థించారు. అసంబద్ధ హామీలు ప్రజాస్వామ్య మనుగడకు ముప్పు అని, రాజ్యాంగ స్ఫూర్తికీ విఘాతమని తెలిపారు ప్రభుత్వ ఖజానాలోంచి ఓటర్లకు డబ్బు ఇవ్వడం లంచం కిందకే వస్తుంది. ఇది అనైతికం. ప్రజాస్వామ్య విలువలను, సంప్రదాయాలను రక్షించాలంటే వీటికి అడ్డుకట్ట వేయాల్సిందే అని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఉచిత హామీలు ప్రకటించే పార్టీల గుర్తులు, రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసే అధికారాన్ని ఎన్నికల సంఘానికి కట్టబెట్టాలని కోరారు. ఉపాధ్యాయ్ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది విజయ్ హన్సారియా, లోక్‌సభ ఎన్నికల ముందే ఈ పిల్‌పై విచారణ జరపాలని అభ్యర్థించారు. ఇందుకు ధర్మాసనం అంగీకరించింది.

## గతంలో కన్నా ముందుగానే వెల్లడి కానున్న ఇంటర్ ఫలితాలు

*వేగంగా సాగుతోంన్న పేపర్ వాల్యుయేషన్*
*నాలుగు దశల్లో కొనసాతున్న మూల్యాంకనం*



తెలంగాణ బ్యూరో, మార్చి 21 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను ఫిబ్రవరి 28 నుంచి మార్చి 19 వరకు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈసారి పరీక్షలకు దాదాపు 9 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇందులో 4,78,527 మంది మొదటి సంవత్సరం విద్యార్థులు కాగా 4,43,993 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఉన్నారు. పరీక్షల ప్రక్రియ ముగియడంతో జవాబు పత్రాల మూల్యాంకనంపై ఇంటర్ బోర్డు దృష్టి సారించింది. ఇప్పటికే ఈ ప్రక్రియ ప్రారంభంకాగా పేపర్ వాల్యుయేషన్ వేగంగా సాగుతోంది. దేశంలో సార్వత్రిక ఎన్నికల కారణంగా ఈసారి ఇంటర్ పరీక్షల మూల్యాంకాన్ని త్వరగా పూర్తిచేసి, ఫలితాలను కూడా త్వరగా విడుదల చేయాలని ఇంటర్మీడియట్ బోర్డు ప్రయత్నిస్తోంది. ఎంసెట్తో పాటు ఇతర పరీక్షల దృష్ట్యా వీలైనంత త్వరగా వాల్యుయేషన్ ప్రక్రియ పూర్తిచేయాలని చూస్తోంది. వీలైతే ఏప్రిల్ మూడోవారం లేదా చివరి వారంలో ఇంటర్ పరీక్షల ఫలితాలు విడుదలయ్యే అవకాశం ఉంది.

**మూల్యాంకనంలో తప్పులొద్దు సిబ్బందికి ఇంటర్ బోర్డు వార్నింగ్**

మూల్యాంకన ప్రక్రియను మొత్తం నాలుగు దశల్లో పూర్తి చేసేందుకు కార్యాచరణను రూపొందించారు. ఇప్పటికే మొదటి విడత వాల్యుయేషన్ ప్రక్రియ పూర్తి అయింది. ప్రస్తుతం రెండో విడత వాల్యుయేషన్ నడుస్తుంది. ఈ నెలాఖారులోపు నాలుగు విడుతలను పూర్తి చేసేలా ప్లాన్ రూపొందించారు అధికారులు. జవాబు పత్రాల మూల్యాంకనంలో సిబ్బంది ఎలాంటి తప్పులు చేయవద్దని ఇంటర్ బోర్డు హెచ్చరించింది. గత అనుభవాల దృష్ట్యా ఈసారి ఎలాంటి వాటికి అవకాశం ఇవ్వొద్దని సూచించింది. పూర్తిస్థాయిలో క్షుణ్ణంగా జవాబు పత్రాలను పరిశీలించిన తర్వాతే మార్కులను ఎంట్రీ చేయాలని సిబ్బందికి దిశానిర్దేశం చేసింది. వాల్యుయేషన్ ప్రక్రియను మానిటరింగ్ చేసేందుకు ప్రత్యేక అధికారులను కూడా నియమించింది. ఈసారి కొత్తగా సంగారెడ్డి జిల్లాలోనూ వాల్యుయేషన్ సెంటర్ ను అందుబాటులోకి తీసుకొచ్చారు. మొత్తంగా చూస్తే గత ఏడాదితో పోల్చితే ఈసారి సాధ్యమైనంత త్వరగా ఫలితాల విడుదల ప్రక్రియను పూర్తి చేయాలని ఇంటర్ బోర్డు భావిస్తోంది.

## పీఎం కిసాన్‌పై లోక్‌సభ ఎన్నికల ప్రభావం

### *17వ విడత నిధులు మరింత ఆలస్యం*



న్యూ ఢిల్లీ, మార్చి 21 (తీన్మార్ న్యూస్): ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పీఎం-కిసాన్) పథకం అనేది వ్యవసాయం, అనుబంధ కార్యకలాపాలకు ఆదాయ మద్దతును అందించే రైతుల సంక్షేమ పథకం. ఈ పథకం కింద అర్హులైన రైతులందరికీ ఒక్కో కుటుంబానికి రూ.6000 చొప్పున కేంద్ర ప్రభుత్వం ఆర్థిక ప్రయోజనం కల్పిస్తుంది. ఫిబ్రవరి 28న ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన కింద 16వ విడతను ప్రధాని నరేంద్ర మోదీ విడుదల చేశారు. మొత్తం రూ. 6,000 వార్షిక మొత్తంలో ప్రధానమంత్రి ఈ విడత రూ. 2,000 చొప్పున 9 కోట్ల మంది రైతుల ఖాతాలకు బదిలీ చేశారు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి కింద ప్రధాని మోదీ విడుదల చేసిన మొత్తం రూ. 21 వేల కోట్లకు పైగా ఉంది. పీఎం-కిసాన్‌లో 9,01,67,496 మంది రైతులు లబ్ధి పొందారు. అయితే పీఎం కిసాన్ 17వ విడత సొమ్ము త్వరలోనే కేంద్ర ప్రభుత్వం రిలీజ్ చేయనుంది. పీఎం కిసాన్ 17వ విడత నిధులు పొందాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో పీఎం కిసాన్ తదుపరి నిధులను ఎలా పొందాలో... ఓసారి తెలుసుకుందాం.

**ఈ-కేవైసీ తప్పనిసరి**

పీఎం కిసాన్ వెబ్ సైట్ ప్రకారం పీఎం కిసాన్ నమోదు చేసుకున్న అర్హులైన రైతులకు ఈ-కేవైసీ తప్పనిసరి. పీఎం కిసాన్ పోర్టల్లో ఓటీపీ -ఆధారిత ఈ-కేవైసీ అందుబాటులో ఉంది. బయోమెట్రిక్ ఆధారిత ఈ-కేవైసీ కోసం రైతులు సమీపంలోని సీఎస్‌సీ కేంద్రాలను కూడా సంప్రదించవచ్చు.

**17వ విడత నిధుల జమ ఎప్పుడంటే?**

పీఎం-కిసాన్ పథకం షెడ్యూల్ ప్రకారం వాయిదాలు ప్రతి నాలుగు నెలలకు ఒకసారి విడుదల చేస్తారు. గత ఏడాది నవంబర్లో విడుదల కాగా ఈ ఏడాది ఫిబ్రవరిలో 16వ విడత విడుదలైంది. కాబట్టి పీఎం-కిసాన్ సమ్మాన్ నిధి 17వ విడత జూన్ 2024లో విడుదల అవుతుంది. అయితే లోక్ సభ ఎన్నికల కారణంగా ఇది ఆలస్యమయ్యే అకాశం ఉందని చెబుతున్నారు.

**పీఎం కిసాన్ ఈ-కేవైసీ ఇలా**

పీఎం కిసాన్ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలి. తర్వాత ఈ-కేవైసీ ఎంపికను ఎంచుకోవాలి. ముందుగా మీ ఆధార్ నంబర్‌ను నమోదు చేయాలి. ఆపై క్యాప్చాలో పూరించి, సమర్పించాలి. ఆధార్ లింక్ చేసిన మొబైల్ నంబర్‌ను నమోదు చేయాలి. తర్వాత గెట్ ఓటీపీపై క్లిక్ చేసి దానిని సమర్పిస్తే ఈ-కేవైసీ విజయవంతంగా ప్రాసెస్ అవుతుంది.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# ఆహార భద్రతలో పాలకుల వైఫల్యం!

భారత సామాజిక వ్యవస్థ వర్గ వ్యత్యాసాలాతో కూడుకొని వుంది. ప్రజలు పేద, ధనికవర్గాలుగా విభజించబడ్డారు. దేశ సంపద అంతా ధనిక వర్గాల వద్దే పోగుబడి వుంటుంది. శ్రమపడి ఉత్పత్తులు సృష్టించే పేదలకు వాటిపై హక్కులేక, వేతన కూలీలుగా చాలీచాలని ఆదాయంతో దుర్భర జీవితాలు గడుపుతున్నారు. సరైన ఆహారం పొందలేక అనేక రోగాల పాలవుతున్నారు. వారి పిల్లలు పోషకాహార లోపం వలన రక్తహీనతకు, బరువు తక్కువకుగురై ప్రాణాలు కోల్పోతున్నారు. పేదరికానికి, ఆహార భద్రతకు, పోషకాహార లోపానికి అవినాభావ సంబంధం వున్నది. పేదరికం నుంచి పేదలు బయట పడాలంటే వారి కుటుంబ ఆదాయం పెరగాలి. ఆదాయం పెరగాలంటే వారు చేసే ఉత్పత్తులపై వారికి హక్కు వుండాలి. గ్రామీణ పేదలు రెక్కలుచేసుకుని చెమట బిందువులే సాగునీరుగా మార్చి పంటలు పండిస్తే వాటిపై వారికీ ఎటువంటి హక్కు లేకుండాపోయింది. ఎటువంటి శ్రమ చేయని భూ కామందులు ఆ పంటలను తన్నుకుపోతున్నారు. పేదల రెక్కల కష్టాన్ని దోచుకుని విలాస జీవితాలు గడుపుతున్నారు. పట్టణ శ్రామికవర్గ తమ శ్రమశక్తితో, నైపుణ్యంతో ఫ్యాక్టరీల్లో ఉత్పత్తుల చేస్తున్నారు. వారు కష్టపడే ఫ్యాక్టరీల్లో వారికి ఎటువంటి భాగస్వామ్య లేదు. వారు చేసే అదనపు శ్రమశక్తితో పెట్టుబడిదారులు లాభాలు గడిస్తూ కోట్లకు పడగలెత్తుతున్నారు. గ్రామీణ పేదల, పట్టణ శ్రామికుల శ్రమశక్తిని కొల్లగొట్టిన భూకామందులు, బడా పెట్టుబడిదారులు సంపదకు అధిపతులవుతున్నారు. ఫలితంగా పేద, ధనిక వర్గాల వ్యత్యాసం దేశంలో తీవ్రమైంది. దేశం ఏంతో అభివృద్ధి చెందిందని, అంతరిక్ష పరిశోధనల కోసం రాకెట్లను చంద్రమండలానికి పంపే స్థాయికి ఎదిగామని, ప్రపంచ మూడవ ఆర్థిక వ్యవస్థగా సంపన్న దేశాల సరసన నిలుస్తున్నదని మోడీ ప్రభుత్వం డబ్బాలు కొట్టుకుంటున్నది. అభివృద్ధి అంటే అద్దాల్లా మెరిసే రోడ్లు, బహుళ అంతస్థుల మేడలు, చంద్రమండలాని రాకెట్లు పంపటం కాదు. ఆకలి ఎరగని సమాజం, పస్తులు ఉండని ప్రజలు దేశాభివృద్ధికి నిదర్శనం. భారత అభివృద్ధి ఇందుకు భిన్నంగా ఉంది. పేదరికం, ఆకలి విషయంలో దేశం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నది. 2021లో విడుదలైన గ్లోబల్ ఇండెక్స్ ప్రకారం పేదరికంలో వున్న 116 దేశాల్లో భారత దేశం 101 స్థానంలో ఉంది. ఇది దేశంలో పేదరిక భయంకర స్థితిని తెలియ జేస్తున్నది. ప్రపంచంలో తీవ్ర దుర్భిక్ష, క్షామంతో అల్లాడే దేశం నైజీరియా. ఆ దేశంలో నూటికి 39% మంది ప్రజలు ఆకలితో అలమటిస్తున్నారు. నైజీరియాను వెనక్కి నెట్టేలా భారత పరిస్థితి వుంది. ప్రపంచ పేదరిక రాజధానిగా భారత్ నైజీరియాను వెనక్కి నెడుతుందని గణాంకాలు చెబుతున్నాయి. ప్రపంచంలో జనాభా పెరుగుదలను సూచిస్తూ ప్రపంచ పాపులేషన్ క్లాక్ అనేది వుంటుంది. ఎప్పుడు ఎంత మంది పుట్టారనే దానిపై ఆధారపడి ప్రపంచ జనాభాను అప్ టు డేట్‌గా చూపిస్తుంది. అలాగే వరల్డ్ పావర్టీ క్లాక్ కూడా వుంది. దాని ఆధారంగా ఏయే దేశాల్లో పేదరికం ఎంత ఉంది అనేది అంచనా వేయవచ్చు. ఈ వెబ్‌సైట్ సేకరించిన సమాచారం ప్రకారం నైజీరియా కంటే భారత్‌లో పేదల సంఖ్య ఎక్కువగా వుంది. భారత్‌లో 8,30,68,693 మంది పేదలు కటిక దారిద్ర్యం అనుభవిస్తున్నారు. కనీసం తిండి కూడా దొరకని పేదరికం వారిది. భారత్‌లో ప్రతి ఏడాది పేదరికం పెరుగుతూ ఉంటే, నైజీరియా తగ్గుతూ వస్తున్నది. 2019- 20లో 18.5 శాతం ఉన్న పేదరికం 2020- 21 నాటికి 26.5 శాతానికి పెరిగింది. సంపద కొద్ది మంది ధనికవర్గం వద్ద పోగుపడటంతో దేశంలో నానాటికీ పేదరికం తీవ్రరూపం దాలుస్తున్నది. పూట గడవడమే కష్టంగా పేదల జీవితాలు మారాయి. పేదల ఆకలి కేకల ఆర్తనాధాలు హృదయమున్న మనుషులను కల్లోల పరుస్తున్నది. ఒక వ్యక్తి తీసుకునే పౌష్టికాహార (కేలరీలు) ఆధారంగా గతంలో దారిద్ర్యానికి నిర్వచనంగా చెప్పారు. 2011 -12 లెక్కల ప్రకారం రోజు వారి తలసరి వ్యయాన్ని గ్రామీణ ప్రాంతంలో 26, పట్టణ ప్రాంతంలో 32 రూపాయలగా నిర్ణయించిన తర్వాత దాన్ని 32, 47 రూపాయలుగా దారిద్ర్య రేఖకు దిగువన వున్న వారిని గుర్తించే కమిటీ నిర్ణయించింది. ఇది చాలా హాస్యాస్పదంగా వుంది. ఈ మొత్తంతో తమ అవసరాలను పేదలు ఎలా తీర్చుకోగలుగుతారు. సంపన్న వర్గాలు ఒక కప్పు కాఫీకి ఖర్చుపెట్టే అంత కూడాలేదు. ఈ ఖర్చు చేయగల వారంతా పేదరికానికి ఎగువున వున్న వారుగా చెప్పటమంటే పేదరికాన్ని అపహాస్యం చేయడమే. పౌష్టికాహార లోపం చిక్కిపోయిన, ఎదుగుదల లేని పిల్లలు, పిల్లల మరణాలు, రోజువారీ కుటుంబ వ్యయం పేదరికానికి నిదర్శనం. ప్రపంచ వ్యాప్తంగా పోషకాహారాన్ని ఎదుర్కొంటున్న ఐదు సంవత్సరాల లోపు పిల్లలున్న 116 దేశాల్లో భారత్ టాప్ ర్యాంకులో వుంది. పేదలకు ఆహార భద్రత కల్పించడంలో పాలకులు వైఫల్యం చెందటంపై తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తడంతో దానిని పక్క దారి పట్టించటానికి ప్రజా పంపిణీ (పిడిఎస్) వ్యవస్థ ద్వారా సబ్సిడీ ఇచ్చి ఆహార ధాన్యాలు పంపిణీ చేస్తామని పాలక ప్రభుత్వం ప్రకటించింది. భారత దేశం రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో 1945-జనవరి -14న ఆహార ధాన్యాల సబ్సిడీ పథకం ప్రారంభమైంది. 1947లో భారతదేశంలో రేషన్ ప్రవేశపెట్టడం జరిగింది. అ కాలంలో బెంగాల్లో తీవ్ర కరవు ఏర్పడింది. అధికార మార్పిడి జరిగిన తర్వాత 1960ల ప్రారంభంలో దేశం తీవ్రమైన ఆహార కొరత నేపథ్యంలో రేషన్ వ్యవస్థ పునరుద్ధరణ జరిగింది. ఇవి ఆచరణలో విఫలం కావటంతో 2013 యుపిఎ ప్రభుత్వం జాతీయ ఆహార భద్రతా చట్టాన్ని తెచ్చింది. దేశంలోని మూడు వంతుల మందికి సబ్సిడీ రేట్లపై ఆహారం, పోషకాహార భద్రతను అందించడం ఈ పథకం లక్ష్యంగా చెప్పింది. ఈ చట్టం ప్రకారం దేశ ప్రజల్లో 67% ప్రజా పంపిణీ వ్యవస్థలో చేర్చబడడం ద్వారా 90 కోట్లకు మందికి వర్తింపచేయవలసి ఉండగా, 80 కోట్ల మందికే వర్తించింది. భారత పాలక వర్గాలు, ఐక్యరాజ్య సమితి అభివృద్ధి కార్యక్రమం, ఆక్స్‌ఫర్డ్ లాంటి సంస్థలు 2005 -06, 2019- 21 భారత దేశంలో 415 మిలియన్ల ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారని ప్రకటిస్తున్నాయి. ఇదే నిజమైతే ప్రజా పంపిణీ వ్యవస్థలో అర్హుల సంఖ్య ఎందుకు పెరుగుతున్నది. అత్యోదయ లాంటి పథకాలు ఎందుకు అమలు జరుగుతున్నాయి.

# వాహనాల తనిఖీలో భాగంగా రూ.5,37,500/- డబ్బు, 35.39 లీటర్ల మద్యం సీజ్










వనపర్తి నియోజకవర్గం ప్రతినిధి, మార్చి 21(తీన్మార్ న్యూస్): పార్లమెంట్ ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చినందున నిన్న సాయంత్రం వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి ఐపీఎస్ ఆదేశాల మేరకు వనపర్తి జిల్లా పోలీసులు వనపర్తి జిల్లా అన్ని పోలీస్స్టేషన్లో సిబ్బంది వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా పానగల్ పోలీస్ స్టేషన్ కొత్తపేట ఎక్స్ రోడ్ దగ్గర రూ. 3,47,000/- మరియు 2.25 లీటర్ల మద్యం, పెబ్బేర్ పోలీస్ చేక్ పోస్టు నందు 79,500 /- అమరచింత పిఎస్ లిమిట్స్ నాగర్ కాడ్మూర్ చెక్ పోస్ట్ నందు 1,11,000/- అదేవిధంగా ఘనపూర్ పోలీస్ స్టేషన్ లిమిట్స్ నందు 8.8 లీటర్లు మద్యం వీపనగండ్ల పోలీస్ స్టేషన్ లిమిట్స్ నందు 7 లీటర్ల మద్యం, గోపాల్పేట్ పోలీస్ స్టేషన్ లిమిట్స్ నందు 7 లీటర్లు మద్యం శ్రీరంగాపూర్ పోలీస్ స్టేషన్ లిమిట్స్ నందు 11.4 లీటర్ల మద్యం, వనపర్తి జిల్లా ఎస్పైలు తనిఖీలు నిర్వహిస్తుండగా మొత్తం పట్టుబడిన రూపాయలు /స్వాధీన పరుచుకున్న రూపాయలు 5,37,500/- ఇట్టి రూపాయలకు ఎలాంటి ఆధారాలు లేనందున అక్రమంగా తరలిస్తున్న డబ్బులను స్వాధీన పరుచుకోనైనది. బుధవారం మొత్తం రూపాయలు 5 లక్షల 37,500/- మద్యం 35.39 లీటర్లు స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్టు ఎస్పీ రక్షిత మూర్తి తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్స్ బుక్ ల పంపిణి

భువనగిరి టౌన్, మార్చి 21(తీన్మార్ న్యూస్): యాక్ట్ అఫ్ కైన్డ్ నెస్ ప్రోగ్రాం లో భాగంగా బాష్ బ్రిడ్జి స్కిల్ ఇండియా వారి సహకారంతో ఉదిత స్వచ్ఛంద సేవ సంస్థ ఉదిత ఒకేషనల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ -భువనగిరి వారి ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలోని తాత నగర్ మూడవ నెంబర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లోని మా విద్యార్థులకు ఉచితంగా నోట్‌బుక్స్, డ్రాయింగ్ బుక్స్, పెన్స్, పలకలు, స్నాక్స్ పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. లోక్య నాయక్, బాష్ బ్రిడ్జి స్కిల్ ఉదిత సెంటర్ వారిని అభినందించారు. ముందు ముందు ఇలాంటి సామాజిక సేవ కార్యక్రమాలు చేయడానికి సంస్థలు ముందుకు రావాలని తెలిపారు. అలాగే బాష్ బ్రిడ్జి స్కిల్ డెవలప్మెంట్ కోఆర్డినేటర్ మరియు ఉదిత ఒకేషనల్ కళాశాల డైరెక్టర్ చేగూరి రమణ వాసు మాట్లాడుతూ ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు చదువుతున్న 75 మంది విద్యార్థులకు మరియు తాతా నగర్ లోని ఉన్న రెండు అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు ఉచితంగా బాష్ బ్రిడ్జ స్కిల్ ఇండియా వారి సహకారంతో మా ఉదిత సంస్థ నుండి పంపిణీ చేశారని తెలిపారు. అలాగే ముందు ముందు మా సంస్థ నుండి ఈ పాఠశాలకు మరియు విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తాము. ఈ కార్యక్రమంలో ఉదిత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు పాశం అలివేలు జనార్దన్, బాష్ బ్రిడ్జి ఉదిత స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ విద్యార్థులు మరియు ఆర్పి ఉదరి భాగ్యలక్ష్మి, అంగన్వాడీ టీచర్స్ తాడెం అరుణ, ముదిగొండ బాలమణి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు,








తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోనే తంబిక పుణ్యక్షేత్రంగా యాదగిరిగుట్ట ఆలయం

## - గవర్నర్ సిపి రాధాకృష్ణన్



యాదగిరిగుట్ట, మార్చి 21(తీన్మార్ న్యూస్): దేశంలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయం నిల్వనుందని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ సిపి రాధాకృష్ణన్ అన్నారు. బుధవారం రాత్రి ఆయన శ్రీ లక్ష్మీనరసింహస్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని, మొదటిసారి స్వామివారి దర్శనానికి రావడం సంతోషంగా ఉందని, వేలాది సంవత్సరాల చరిత్ర కలిగిన లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయం ఎంతో అద్భుతంగా ఉందని, అద్భుతమైన రాతి శిల్పంతో నిర్మించిన ఆలయం అద్భుత నిర్మాణం అన్నారు. దేశంలోని ప్రముఖ పుణ్యక్షేత్రంగా యాదాద్రి ఎదుగుతుందని తెలిపారు. తెలంగాణలోని ప్రజలందరికీ స్వామి వారి ఆశీర్వాదం ఉండాలని కోరుకుంటున్నట్లు గవర్నర్ చెప్పారు. మొదటిసారి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ గా రావడం సంతోషంగా ఉందని, భాగ్యలక్ష్మి టెంపుల్ తో పాటుగా యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి దర్శించుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. ఇంతకుముందు ఆలయ అర్చకులు అధికారులు సిఎస్ శాంతి కుమారి ఘన స్వాగతం పలికారు. సాంప్రదాయంగా వేదమంత్రాలు చదువుతూ పూర్వకుంభ స్వాగతం పలికారు. ప్రధాన ఆలయంలో శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అర్చకులు వేద ఆశీర్వచనం చేశారు.

# రేపు జర్నలిస్ట్స్ డిమాండ్స్ డే ను విజయవంతం చేద్దాం

## - ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జి.బాలవర్ధన్



పెబ్బేరు, మార్చి 21(తీన్మార్ న్యూస్): జర్నలిస్టుల సంక్షేమాన్ని విస్మరిస్తూ, మీడియా రంగాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ, షహీద్ భగత్ సింగ్ వర్ధంతి రోజైన 23 శనివారం దేశ వ్యాప్తంగా ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్(ఐజేయు) ఇచ్చిన 'జర్నలిస్ట్స్ డిమాండ్స్ డే' పిలుపును రాష్ట్ర వ్యాప్తంగా అన్నీ జిల్లా కేంద్రాల్లో విజయవంతంగా నిర్వహించాలని, టీయూడబ్ల్యూజే రాష్ట్ర శాఖ తెలిపారు. 23 శనివారం నాడు వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌరస్తా లో ఉదయం 9.30 గంటలకు నిరసన కార్యక్రమం ఉంటుంది కావున జిల్లా కేంద్రంలోని జర్నలిస్టులతో పాటు అన్ని మండలాల్లోని జర్నలిస్టులు అందరూ సకాలంలో జిల్లా కేంద్రానికి రాగలరని పెబ్బేరు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జి.బాలవర్ధన్ తెలిపారు. అనంతరం జిల్లాలో ప్రధాన రాజకీయ పార్టీల బాధ్యులకు, పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు వినతి పత్రాలను అందించడానికి సకాలంలో హాజరు కావాలని కోరారు.

# కొనుగోలు బిల్లులు లేకుండా ఇన్సులిన్ ఇంజెక్షన్లు



## - అక్రమ మార్గాల్లో ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు సరఫరా
## - డీసీఏ దాడుల్లో వెల్లడి

హైదరాబాద్: రాష్ట్రవ్యాప్తంగా డ్రగ్ కంట్రోల్ అధికారుల దాడులు కొనసాగుతున్నాయి. విశ్వసనీయ సమాచారం మేరకు అధికారులు కొనసాగిస్తున్న దాడుల్లో భారీగా కల్తీ, నకిలీ ఔషధాలతో పాటు డ్రగ్ లెసెన్స్ లేని మెడికల్ షాపులు, నిర్దేశించిన ధర కన్నా ఎక్కువ ధరకు ఔషధాల అమ్మకాలు తదితర అక్రమాలు బయటపడుతున్నాయి.

తాజాగా రాష్ట్రంలో హౌల్ సేల్ వ్యాపారులకు సంబంధించిన ఆరు గోడౌన్లలో నిర్వహించిన దాడుల్లో కొనుగోళ్లకు సంబంధించిన బిల్లులు లేకుండా అక్రమంగా నిల్వ ఉంచిన రూ.51.92 లక్షల ఇన్సులిన్ ఇంజెక్షన్లను గుర్తించి సీజ్ చేశారు.

అయితే ఇవి నకిలీవా? లేక అసలువేనా? అనే కోణంలో విచారిస్తున్నారు. కొనుగోలు బిల్లులు లేకుండా సేకరించడంతో డ్రగ్స్ అండ్ కాస్మోటిక్స్ యాక్ట్ 1940 కింద కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# పట్టణంలో బిఎల్ఓలతో సమావేశం



ఆరమ్మూర్ : పట్టణంలోని యం.పి.డి.ఓ కార్యాలయంలోని బుధవారం రెవెన్యూ డివిజనల్ అధికారి, శ్రీ.రాజా గౌడ్ ఆర్మూర్ అర్బన్ రూరల్ బి.యల్.ఓ లతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో పిడబ్ల్యుఓ ,85 సంవత్సరాలు పైబడిన ఓటర్ల జాబితాలు పోలింగ్ బూతుల వారిగా బి.యల్.ఓ లకు అందజేయడం జరిగింది.

అట్టి జాబితాలో ఉన్న ఓటర్లందరికీ రానున్న పార్లమెంట్ ఎన్నికలలో "హెూమ్ వోటింగ్" ప్రక్రియలో భాగంగా 12(డి) దరఖాస్తు ఫారాలను అందించాలని తెలియజేయడం జరిగింది. ఇట్టి సమావేశంలో తహసిల్దార్ శ్రీ.గజానన్, ఉప తహసిల్దార్ (ఎన్నికలు) శ్రీమతి కే. పద్మ, సూపర్ వైజర్లు బూత్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# శబ్ద కాలుష్యానికి కారణమైన ద్విచక్ర వాహనాలపై కొరడా..



## -12 ద్విచక్ర వాహనాలు సీజ్..

సుల్తాన్ బజార్: తీవ్ర శబ్దం చేస్తూ తోటి వాహనదారులను ఇబ్బందులు గురిచేస్తున్న ద్విచక్ర వాహనదారులపై సుల్తాన్ బజార్ ట్రాఫిక్ పోలీసులు కొరడా జూలిపించారు. కోఠి బ్యాంక్ స్ట్రీట్ లో సుల్తాన్ బజార్ ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ రాంబాబు ఆధ్వర్యంలో ఎస్ఐ లు కే సుధాకర్ , సోమశేఖర్ లా బృందం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా విపరీతమైన శబ్ద కాలుష్యాన్ని సృష్టిస్తున్న రాయల్ ఎన్ ఫీల్డ్ వాహనాలపై చాలాన్ లు వేసి వాటి సైలెన్సర్లను తొలగించారు. ఈ సందర్భంగా ఇన్ స్పెక్టర్ రాంబాబు మాట్లాడుతూ.. 12 ద్విచక్ర వాహనాలను గుర్తించి వాహనాలకు ఉన్న సైలెన్సర్లను తొలగించామన్నారు. ఎవరైనా ట్రాఫిక్ నిబంధన ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయని వాహనదారులకు హెచ్చరించారు.

# మేఘూన్న చేయూత అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

వనపర్తి నియోజకవర్గం ప్రతినిధి, మార్చి 21(తీన్మార్ న్యూస్): పెద్దమందడి గ్రామంలో, గొల్ల పర్వతాలు నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి స్వర్గస్తులు అయ్యారు. విషయం తెలుసుకున్న వనపర్తి నియోజకవర్గం పేదల పెన్నిధి, నిరూపేదలను ఆపదలో ఆదుకునే వ్యక్తి ఎమ్మెల్యే తుడి మేగారెడ్డి, మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. మృతుడు పర్వతాలు కి, ఇద్దరు భార్యలు ఉన్నందున మొదటి భార్య గొల్ల నాగమ్మ కు రూ.5000/- రెండో భార్య బాలకిష్టమ్మ కు రూ.5000/- లను, తుడి మేగారెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు. ఎమ్మెల్యే మేగారెడ్డి కాంగ్రెస్ కార్యకర్తల ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి, మాజీ స్కూల్ చైర్మన్ రవి, టిఎంఆర్ నాయకులు రాఘువేందర్, అమీన్, పాల్గొని, ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే మేగారెడ్డి కి, ఆ కుటుంబ



సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

# అనుమానాస్పద లావాదేవీలను బ్యాంకర్లు గుర్తించాలి

**– జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక**

ఇబ్రహీంపట్నం, మార్చి 21(తీన్మార్ న్యూస్): భారత ఎన్నికల సంఘం పార్లమెంటు ఎన్నికల షెడ్యూల్ ఈ నెల 16న వెలువరించిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి తక్షణమే అమలులోకి వచ్చిందని, జూన్ 6వ తేదీ వరకు ఇది అమలులో ఉంటుందని, అనుమానాస్పద లావాదేవీలను బ్యాంకర్లు గుర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక అన్నారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక జిల్లా స్థాయి బ్యాంకర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లక్ష రూపాయలకు పైగా డబ్బుల లావాదేవీలు జరిపితే ఖచ్చితంగా వివరాలు తెలియజేయాలని అన్నారు. జిల్లాలో ఏటీఎంల్లో డబ్బులు నింపేందుకు వచ్చే సెక్యూరిటీ వ్యాన్ లను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అన్నారు. ఏజెన్సీలు పెద్ద మొత్తంలో డబ్బులు తరలించాలంటే తెలంగాణ సీఈఓ నుంచి అనుమతి తప్పనిసరిగా పొందాలని అన్నారు. లాకర్స్ లో గోల్డ్ ను పర్యవేక్షించి, క్యాష్ జనరేట్ చేయడానికి క్యూఆర్ కోడ్ ను ఉపయోగించాలని, వెహికిల్ నంబర్ లను తనిఖీ చేయాలని వివరించారు. అలాగే ప్రతి రోజూ క్యాష్ డిపాజిట్ వివరాలను నమోదు



చేయాలని ఆదేశించారు. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థి ఎన్నికల ఖర్చుల వివరాలు కొత్త ఖాతాను తెరవలసీ ఉంటుందని సూచించారు. ఎన్నికలలో విధులు నిర్వహించుటకు బ్యాంకులలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వివరాలు ఎపిక్ కార్డు వివరాలతో పూర్తి సమాచారం అందజేయాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, ఎల్డీఎం కుసుమ, వివిధ బ్యాంక్ల ప్రతినిధులు, ఎలక్షన్ సూపర్డెంట్ సైదులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కత్తెరలు బహుకరణ చేసిన పల్లివాడ సింగిల్ విండో డైరెక్టర్ కల్లూరి సైదమ్మ నగేష్





రామన్నపేట, మార్చి 21(తీన్మార్ న్యూస్): మండలంలోని పల్లివాడ గ్రామంలో కుట్టుమిషన్ నేర్చుకున్న మహిళలకు కత్తెర్ల బహుకరణ చేసిన సింగిల్ విండో డైరెక్టర్ కల్లూరి సైదమ్మ నగేష్ నాక్ సంస్థ వారు మహిళలకు పల్లివాడ గ్రామంలో కుట్టుమిషన్ శిక్షణ ఏర్పాటు చేశారు. ఈ యొక్క ఈ శిక్షణ గతమూడు నెలలుగా పల్లివాడ గ్రామంలో పూర్తి చేసుకున్న వారికి తమ సొంత డబ్బులతో సహకారంగా ఉంటుందని, ప్రతి మహిళ తన సొంత కాళ్ళ మీద నిలబడి వాళ్ల యొక్క సొంత అవసరాల సహకారంగా కుట్టు మిషన్లు నాక్ సంస్థ వాళ్ళు అందించడం సందర్భంగా వారికి మా వంతు సహాయంగా కత్తెరలు అందజేసి వారి కొంత సహకారంగా ఉంటుందని చెప్పి వారికి సహకారాన్ని అందించారు. తదనంతరం కుట్టుమిషన్ శిక్షణ సభ్యులు గ్రామ మాజీ ఉపసర్పంచ్ సింగిల్ విండో డైరెక్టర్ చిరు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో నాక్ కుట్టు మిషన్ శిక్షణ టీచర్ నవ్య, పల్లివాడ సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి పావిరాల మచ్చగిరి, మాజీ వార్డు సభ్యులు బైకానీ నర్మద, నరసింహా, జనాపాల లక్ష్మణ్, గట్టు నరసింహా, కుట్టు మిషన్ శిక్షణ సభ్యులు నాంపల్లి ఉమారాణి, కల్లూరి మాధవి, మల్లెపాక వసంత, శ్రీలక్ష్మి, నికిత, పూజ, తదితరులు పాల్గొన్నారు.

# భారత ప్రజాస్వామ్యంపై బిజెపి దాడి చేస్తుంది, నీలం పద్మ



ఆలేరు,మార్చి 21(తీన్మార్ న్యూస్): ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కాలాంబా స్టేట్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు ఆదేశాల మేరకు స్టేట్ మహిళా కాంగ్రెస్ ఇన్చార్జి కోఆర్డినేటర్ యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి పత్రిక విలేకరులతో మాట్లాడుతూ భారత జాతీయ కాంగ్రెస్ పార్టీని ఆర్థికంగా కృంగదీయడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఒక కుట్ర చేస్తున్నారు. ప్రజల నుంచి వచ్చిన విరాళాలను స్తంభింప చేస్తుంది, మా ఖాతాల నుండి డబ్బులను బలవంతంగా బిజెపి ప్రభుత్వం లాకు చేయిస్తుంది. పార్లమెంటు ఎన్నికలకు కొద్ది రోజుల ముందు డబ్బు మరియు వనరుల కొరత కారణంగా కాంగ్రెస్ ఎన్నికల్లో పోటీ చేయకూడదని కోరుతూ బిజెపి రచ్చసృష్టిస్తుంది, బిజెపి ప్రభుత్వానికి దమ్ము ఉంటే ఎన్నికల్లో నిలబడి మీ సత్తా చూపించండి కానీ ఇలాంటి చిల్లర వ్యవహారం చేయకూడదని మోడీ బిజెపి ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నారు. మా కాంగ్రెస్ పార్టీ మీరు ఎన్ని అరాచకాలు సృష్టించిన మా ఎన్నికల ప్రచారం కొనసాగిస్తామని ఎక్కువ సీట్లు గెలిచి రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రి చేస్తామని తెలిపారు. ప్రజల నుండి కాంగ్రెస్ పార్టీకి ఎక్కువ స్పందన ఉందని బిజెపి నాయకులు ఓర్వలేక పోతున్నారు. ఒకవైపు ఎలక్టోరల్ బాండ్ సమస్య ఉంది, దీనిని సుప్రీంకోర్టు రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించింది, మరియు కాంగ్రెస్ పార్టీ ఆర్థికస్థితి చాలా బాగుంది. కాబట్టి ఇకనైనా బుద్ధి తెచ్చుకొని అప్రజాస్వామిక పరిపాలన చేయకూడదని ప్రజల పక్షాన బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ప్రజలకు అండగా ఉంటుందని అన్నారు. రాబోయే లోకసభ ఎలక్షన్ లో ప్రజలే బిజెపికి బుద్ధి చెప్తారని అన్నారు.

# అనుమానాస్పదంగా మహిళ మృతి

టేక్మాల్, మార్చి 21(తీన్మార్ న్యూస్):0 అనుమానాస్పదంగా మహిళా మృతి చెందిన సంఘటన మెదక్ జిల్లా, టేక్మాల్ మండలం, తంప్లూర్ గ్రామం లో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం తంప్లూర్ గ్రామానికి చెందిన దుబ్బగళ్ల సంగమ్మ (45) నివసిస్తున్న ఇంట్లోనే హత్య చేసి ఎవరికి అనుమానం రాకుండా నిందితులు ఓక తలుపు గడియ పెట్టి మరొక తలుపు కు తాళం వేసి వెళ్ళారు. ఉదయం 9 అవుతున్న సంగమ్మ తలుపులు మూసి ఉండి బయటకు రాకపోవడంతో హైదరాబాద్ లో ఉంటున్న ఆమె కుమారుడు నాగరాజుకు గ్రామస్థులు ఫోన్ ద్వారా సమచారం ఇవ్వగా వెంటనే బయలుదేరి వచ్చారు. పోలీసులకు పిర్యాదు చేయగా సంఘటనా స్థలానికి చేరుకున్న సిఐ రేణుక తాళం పగులగొట్టి చూడగా రక్తపు గాయాలతో మృతి చెంది కనిపించింది. ఆనంతరం క్లూస్ టీం డాగ్ స్క్వాడ్ బృందాలను రప్పించి ఆధారాలు సేకరించారు. డెడ్



బాడీని పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ఆసుపత్రికి తరలించారు.

# రాష్ట్ర ఎంబిసి కార్పొరేషన్ చైర్మన్ గా ఎన్నికైన జెరిపేటి జైపాల్

**– శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన నాయకులు**

రంగారెడ్డి, మార్చి 21(తీన్మార్ న్యూస్): నూతనంగా తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల అభివృద్ధి కార్పొరేషన్(ఎం బి సి) చైర్మన్ గా నియమితులైన వడ్డెర సామాజిక వర్గానికి చెందిన నాయకులూ టీపీసిసి ప్రధాన కార్యదర్శి జెరిపేటి జైపాల్ ని గురువారం రోజు వారి నివాసములో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికారప్రతినిధి వరికుప్పల సుధాకర్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దేరంగుల కృష్ణ తో వెళ్లి మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా వడ్డెర జాతి ని ప్రభుత్వం గుర్తించి జైపాల్ అన్న కి రాష్ట్ర ఎంబిసి చైర్మన్ పదవి ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, మిగతా మంత్రివర్గానికి ధన్యవాదాలు తెలుపుతూ ఈ పదవితో వెనుకబడిన తరగతుల కులాల అభ్యున్నతికి పాటుపడాలని ముక్యంగా వడ్డెర జాతి అభ్యున్నతికి తోడ్పాడాలని మాలాంటి యువనాయకులకు బాసటగా అండగా ఉండాలని కోరుకుంటూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన పదవులను పొందాలని వరికుప్పల సుధాకర్ కోరుకున్నారు. ఈ సందర్భంగా జెరిపేటి జైపాల్ మాట్లాడుతూ రాష్ట్రం లో ఉన్నటువంటి వెనుకబడిన తరగతుల అభ్యున్నతికి తను తప్పకుండ తోడ్పాటు అందిస్తానని అభివృద్ధికి కృషిచేస్తానని అదేవిధంగా వడ్డెర జాతికి సహాయ



సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని వడ్డెరుల కష్టాలు, డిమాండ్లను తప్పకుండా ప్రభుత్వం, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే ప్రయత్నమూ తప్పకుండా చేస్తాను అన్నారు. వడ్డెర కులస్థులంతా ఒక్కతాటి పైకి వచ్చి పనిచేయాలని ఆయన సూచించారు. యువనాయకులకు తన సపోర్ట్ ఎల్లప్పుడూ ఉంటుందని అయన తెలియచేసారు. అదేవిధంగా తనను గుర్తించి తనకి ఈ పదవి ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ పెద్దలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,మిగతా మంత్రి వర్గ సభ్యులకు ధన్యవాదాలు తెలుపుతూ తనకు ఇంతటి విశేష ఆదరణతో అభినందనలు శుభాకాంక్షలు తెలిపిన ప్రతీ ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలియజేసారు. ఈ యొక్క కార్యక్రమం లో వడ్డెర సంఘం నాయకులు మంజాల నాగేష్, వరికుప్పల యాదయ్య, గండికోట యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మాయిలను చదవనిద్ధాం వారిని ఉన్నత శిఖరాలను ఎదగనిద్దాం





తుర్కపల్లి, మార్చి 21(తీన్మార్ న్యూస్): మండలంలోని తిరుమలాపూర్ గ్రామంలో జిల్లా శిశు వయోవృద్ధుల వికలాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం అంగన్వాడి సెంటర్ 2 లో బేటి పడావో బేటి బచావో కార్యక్రమంలో భేటీ జన్మోత్సవం సందర్భంగా జిల్లా మహిళా సాధికారత బృందం ఆడపిల్లలకు జన్మనిచ్చిన తల్లులకు బాలింతలకు చీరలు పుట్టిన ఆడబిడ్డలకు డ్రెస్సులు పంపిణీ చేశారు. అనంతరం పోషణ్ పక్వాడ మాసం కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. కార్యక్రమంలో తుర్కపల్లి సెక్టార్ సూపర్వైజర్ విజయ రాణి జిల్లా మహిళా సాధికారత కేంద్రం అధికారులు భార్గవి మనీషా అంగన్వాడీ టీచర్లు ఆరే అనిత, తునికి సునీత, ఆడబిడ్డల తల్లులు, మహిళలు శిరీష, మానస, చిగుర్ల రాజమ్మ, రేణుక, స్వప్న, మమత, ప్రేమలత, మమత, రాజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి గ్రీవెన్స్ కమిటీ ఏర్పాటు

**– ఎన్నికల నియమావళి పకడ్బందీగా అమలు అవుతుంది**

**– జిల్లా కలెక్టర్ హనుమంతు కే. జేండగే**

భువనగిరి జిల్లా ప్రతినిధి, మార్చి 21(తీన్మార్ న్యూస్): ఎన్నికల నిబంధనల మేరకు తనిఖీలలో స్వాధీనం చేసుకున్న నగదు, ఇతర వస్తువులను పరిశీలించి విడుదల చేసేందుకు జిల్లా స్థాయి గ్రీవెన్స్ కమిటీని ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కే.జెండగే నేడొక ప్రకటనలో తెలిపారు. లోకసభ సాధారణ ఎన్నికలు 2024 దృష్ట్యా ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోనికి వచ్చినందున జిల్లాలో పోలీసు, ఫ్లయింగ్ స్క్వాడ్స్ టీములు, స్టాటిస్టికల్ సర్వైలెన్స్ టీములు తనిఖీలలో స్వాధీనం చేసుకున్న 50 వేల రూపాయలు మించి నగదు, ఇతర వస్తువులను పరిశీలించి విడుదల చేసేందుకు జిల్లా స్థాయి గ్రీవెన్స్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. స్వాధీనం చేసుకున్న నగదు, వస్తువులను విడుదల చేసేందుకు వచ్చిన ఫిర్యాదులు, దరఖాస్తులను జిల్లా కలక్టరేటు కార్యాలయం రెండవ ఫ్లోర్ లోని 28 వ రూమ్ నెంబరులో ఉన్న కమిటీ కన్వీనర్, జనరల్ మేనేజరు, జిల్లా పరిశ్రమల కేంద్రం కార్యాలయములో గ్రీవెన్స్ కమిటీ పరిశీలిస్తుందని, ఆధారాలు లేకుండా ఎక్కువ మొత్తంలో నగదు తీసుకెళ్లవద్దని, అలా దొరికిన నగదును సీజ్ చేసి డిపాజిట్ చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికలకు సంబంధం లేదని సరైన ఆధారాలు చూపితే తిరిగి ఇచ్చేస్తారని, అత్యవసర వైద్యం, కళాశాల ఫీజులు, వ్యాపారం, వివాహం, ఇతర అవసరాలకు తీసుకెళ్లేవారు సరైన పత్రాలతో నగదు తీసుకెళ్లాలని సూచించారు. ఆధారాలు లేక సీజ్ అయిన నగదు విషయమై అప్పీలు చేసుకునేందుకు సరైన ఆధారాలతో దరఖాస్తు చేసుకోవడానికి గ్రీనెన్స్ కమిటీ కన్వీనర్ జె.రాజేశ్వర్ రెడ్డి సెల్ నెంబరు 9848156183 సంప్రదించాలని తెలిపారు.

# వీరాంజనేయ స్వామి దేవాలయం నిర్మాణ పనులు పరిశీలన

**– చేసిన మాజీ వ్యవసాయ శాఖ మంత్రివర్యులు, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**






వనపర్తి నియోజకవర్గం ప్రతినిధి, మార్చి 21(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా, పాతబజార్ నందు రోడ్డు విస్తరణలో బాగంగా ఆదునీకరిస్తున్న దేవాలయం పనులను బిఆర్యస్ నాయకులతో కలిసి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పరిశీలించారు. గతములో ఈ గుడి నిర్మాణం కోసం మాజీ మంత్రి తన సొంత డబ్బులు 5 లక్షలు ఇవ్వడం జరిగింది అదేవిధంగా కాళికామాత దేవి దర్శనం చేసుకుని ఈ రెండు దేవాలయాల నిర్మాణం కోసం సహకారం అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, నీలస్వామీ, ఎర్ర.శ్రీను, బాలస్వామి, రామస్వామి, రవి, తదితరులు పాల్గొన్నారు.

# కరాటే మాస్టర్ మహేష్ ని అభినందించిన సరోజినీ హాస్పిటల్ డైరెక్టర్ భరత్ కుమార్ రెడ్డి



పెబ్బేరు, మార్చి 21(తీన్మార్ న్యూస్): చెలిమిల్ల కరాటే మాస్టర్ మహేష్ ఆధ్వర్యంలోని నిర్వహించిన నేషనల్ కరాటే ప్రోగ్రాంకు హాజరు కాలేనందువలన మహేష్ ను ప్రత్యేకంగా పిలిపించి సరోజిన్ హాస్పిటల్ డైరెక్టర్ భరత్ కుమార్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలోని భరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నేటి సమాజంలోని ప్రతి పౌరుడికి మరియు మహిళలకు ఆత్మరక్షణకై కరాటే ఎంతో అవసరమని, కరాటే నేర్చుకోవడం ద్వారా మహిళలు తమ తమను తాము రక్షించుకోగలుగుతారని సూచించారు. ప్రతి విద్యార్థి, విద్యార్థులు కరటతోపాటు క్రీడల్లో రాణించాలని భరత్ కుమార్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలోని డాక్టర్ భరత్ కుమార్ రెడ్డి, కరాటే మాస్టర్ మహేష్, తీన్మార్ న్యూస్ రిపోర్టర్ లక్ష్మీనారాయణ మరియు హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళి ఉల్లంగిస్తే చర్యలు



వనపర్తి నియోజకవర్గం ప్రతినిధి, మార్చి 21(తీన్మార్ న్యూస్): ఎన్నికల ప్రచార సభలు, సమావేశాలు ఇతర కార్యక్రమాల కోసం ముందస్తు గానే దరఖాస్తు చేసుకొని అనుమతి పొందాల్సి ఉంటుందని అని పెద్దమందడి సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ శివ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ శివ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘము, లోకుసభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో, జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుల్లోకి వచ్చిందని అన్నారు. రాజకీయ పార్టీలకు, నాయకులకు, అభ్యర్థులకు, ఎన్నికల ప్రచార సభలు, సమావేశాలు నిర్వహించు కునేందుకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని ఎస్ఐ ఈ.శివ కుమార్ అన్నారు. కనీసం 48 గంటల ముందు సు విధ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ముందు ఎవరు దరఖాస్తు చేసుకుంటే వారికీ అనుమతి ఉంటుందని రాత్రి 10 నుండి ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్ లు వినియోగించడానికి వీలులేదని అన్నారు. మతం, కులం, ప్రాంతీయ అంశాలను ప్రస్థావిస్తూ విద్వేషాలు చెలరేగేలా వాక్యాలు చెయ్యడం నిషేధమని, ఓటర్లను ప్రలోబాలకు గురిచేయ్యటం, బెదిరిపులకు పాలుపడడం, తప్పుడు ప్రచారాలు చేస్తే చట్ట ప్రకారం.చర్యలు తీసుకుంటామని ఎస్ఐ ఈ. శివకుమార్ తెలిపారు. ఆలయాలు, మసీదులు, చర్చిలు ప్రార్థన పోలింగు కేంద్రాలకు 100 మీటర్ల దూరం లో ప్రచారం చేయ్యారాదని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావలి ఉల్లంగనపై వచ్చే ఫిర్యాదులను ఎప్పటి కప్పుడు పరిస్కరిస్తామని తెలిపారు. ఎన్నికల నియమాలపై పిర్యాదులను 1950 టోల్ ఫ్రి నెంబర్ ద్వారా, సి విజిల్ యాప్ ద్వారా చేయవచ్చని సూచించారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడినందున, రాజకీయ పార్టీలకు చెందిన వాల్ రైటింగ్, ఫ్లెక్సీ లు, హోర్డింగులు, ఫోటో లను ప్రభుత్వ కార్యాలయాల్లో 24 గంటల వ్యవధిలో బస్టాండ్, పెట్రోల్ బంక్, ప్రజలు ఉండే పరిసరాల్లో, పూర్తి స్థాయిలో తొలగించాలని అన్నారు. అలాగే ప్రతి వ్యక్తి దగ్గర 50 వేల రూ.కు మించి ఎక్కువ ఉంటే తగిన ఆధారాలు చూపాలని, లేదంటే అట్టి డబ్బులు సిజు చేస్తామని పెద్దమందడి సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ ఈ,శివ కుమార్ తెలిపారు.

# మాదిగలకు కాంగ్రెస్‌లో అన్యాయం..

**మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్**
**నాగర్‌కర్నూల్ అభ్యర్థిగా నేనే అర్హుడిని**
**మల్లు రవికి ఇప్పటికే క్యాబినెట్ హోదా**
**ఖమ్మం నేతలు నిజాలు దాచేస్తున్నారు**
**తక్షణమే మీరు జోక్యం చేసుకోండి**
**సోనియాగాంధీకి సంపత్‌కుమార్ లేఖ**



హైదరాబాద్: నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థిగా తానే అన్నివిధాలా అర్హుడినని, తక్షణమే జోక్యం చేసుకొని తనకు న్యాయం చేయాలని కోరుతూ కాంగ్రెస్ నేత, మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ పార్టీ అగ్రనేత సోనియాగాంధీకి లేఖ రాశారు. వాస్తవాలను దాచిపెట్టి తనకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. మాదిగ ఉపకులానికి చెందిన తానే నాగర్‌కర్నూల్ స్థానానికి అన్ని అంశాల్లో అర్హత కలిగిన, గెలవగల అభ్యర్థినని వివరించారు. నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 17,30,781 మంది కాగా అందులో మాదిగ ఓటర్లు 3,75,532, మాల ఓటర్లు 62,801 మంది ఉన్నారని వివరించారు. ఖమ్మం నాయకులు, ఏఐసీసీ నాయకులు కలిసి వాస్తవాలను అణచిపెట్టి, అదే నియోజకవర్గంలో నాలుగుసార్లు ఓడిపోయిన, మాల కులానికి చెందిన మల్లు రవి పేరును ఖరారు చేశారని, హార్డ్‌కోర్ కార్యకర్తనైన తనకు అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. మల్లు రవికి ఇదివరకే ఢిల్లీలో ప్రత్యేక ప్రతినిధిగా క్యాబినెట్ హోదా కల్పించారని గుర్తుచేశారు. తాను ఇన్‌చార్జి సెక్రటరీగా మహారాష్ట్ర స్క్రీనింగ్ కమిటీ సమావేశాల్లో బిజీగా ఉన్న సమయంలో మల్లు రవి పేరును సీఈసీకి ప్రతిపాదించారని పేర్కొన్నారు.

# గురుకులాల్లో విద్యార్థుల ఘర్షణ.. జూనియర్లు, సీనియర్లంటూ పరస్పర దాడులు



వెల్గటూర్/కొత్తకోట: గురుకుల పాఠశాలల్లో కలిసిమెలిసి ఉండాల్సిన విద్యార్థులు తరచూ ఘర్షణలకు దిగుతు న్నారు. జూనియర్లు, సీనియర్లు అనే భావన తీసుకొచ్చి దాడులకు దిగుతున్నారు.

జూనియర్లు, సీనియర్లు అనే భావన తీసుకొచ్చి దాడులకు దిగుతున్నారు. మాట వినడం లేదన్న కోపంతో మితిమీరి ప్రవర్తిస్తున్నారు. అందుకు.. జగిత్యాల, వనపర్తి జిల్లాల్లోని గురుకుల పాఠశాలల్లో వారం రోజుల కిందట జరిగిన గొడవలే నిదర్శనం. తల్లిదండ్రుల చొరవతో ఈ రెండు చోట్ల జరిగిన ఘటనలు ఆలస్యంగా బుధవారం వెలుగులోకి వచ్చాయి. జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం గుంజపడుగుకు చెందిన పస్తం లత–కనకయ్య కొడుకు రిషి (13) వెల్గటూర్ మండలం స్తంభంపల్లి బీసీ గురుకులంలో 8వ తరగతి చదువుతున్నాడు. తన పుట్టినరోజున రిషి డ్రెస్ దొంగిలించాడని తోటి విద్యార్థి రాము జనవరి 9న 9, 10వ తరగతి చదువుతున్న అభినయ్, శ్రీహర్ష, శ్రీకాంత్‌కు చెప్పాడు. అదే రోజు రాత్రి ఆ ముగ్గురు డ్రెస్ గురించి రిషిని అడిగారు. తనకేం తెలియదని చెప్పినా వినకుండా పరీక్ష ప్యాడ్‌లతో తలపై గట్టిగా కొట్టగా తలకు తీవ్రగాయమైంది. ఈ విషయాన్ని ఎవరికైనా చెప్తే.. బిల్డింగ్‌పై నుంచి తోసేస్తామని బెదిరించడంతో రిషి ఎవరికీ చెప్పలేదు. కొద్ది రోజులుగా అనారోగ్యానికి గురవుతుండటంతో తల్లిదండ్రులు హాస్టల్ నుంచి ఇంటికి తీసుకెళ్లి తరచూ దవాఖానల్లో చూపించారు. అయినా తగ్గకపోవడంతో మూడు రోజుల క్రితం కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ వైద్యుడికి చూపించగా, వైద్యుడి సలహా మేరకు ఎంఆర్ఐ తీయించారు. తలకు బలమైన గాయం కావడంతో మెదడులో రక్తం గడ్డ కట్టినట్టు వైద్యులు గుర్తించారు. దీంతో తల్లిదండ్రులు రిషిని నిలదీయగా.. అసలు విషయం చెప్పాడు. ఆగ్రహించిన తల్లిదండ్రులు, బంధువులు బుధవారం గురుకులానికి చేరుకొని ఆందోళన చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడకు చేరుకొని తల్లిదండ్రులను సముదాయించారు.

వనపర్తి జిల్లాలో..

కొత్తకోట పట్టణ సమీపంలోని సాంఘిక సంక్షేమ (వీపనగండ్ల) గురుకుల పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులపై 9వ తరగతి స్టూడెంట్స్ కొన్ని రోజులుగా దాడికి పాల్పడుతున్నారు. జూనియర్స్ చెప్పిన మాట వినడం లేదని తరచూ కర్రలతో దాడి చేస్తున్నా.. బాధిత విద్యార్థులు ఎవరికీ చెప్పలేదు. రెండు రోజుల క్రితం 9వ తరగతి చదువుతున్న హర్ష, శివాజీ, కేతన్, ప్రసాద్ 8వ తరగతి విద్యార్థుల వీపులపై కర్రలతో దాడి చేయగా వాతలు పడ్డాయి. ఈ విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు బుధవారం పాఠశాలకు చేరుకొని ప్రిన్సిపాల్ దయాకర్‌ను నిలదీశారు. ఆర్సీవో విద్యులతకు సమాచారం అందించగా.. పాఠశాలకు చేరుకొని విద్యార్థులను విచారించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా దాడి చేసిన నలుగురు విద్యార్థులను పది రోజులపాటు సస్పెండ్ చేశారు.

# రాష్ట్రంలో పడకేసిన పారిశ్రామికం.. నిలిచిపోయిన అనుమతులు, భూ కేటాయింపులు

**కొత్త పాలసీ వచ్చేవరకూ ఆగాలంటున్న అధికారులు**



హైదరాబాద్: రాష్ట్రంలో పారిశ్రామిక రంగం గత ఐదు నెలల నుంచి పూర్తిగా పడకేసింది. అసెం బ్లీ ఎన్నికల కోడ్ మొదలైనప్పటి నుంచి కొత్త పరిశ్రమలకు అనుమతులు, భూముల కేటాయింపులు నిలిచిపోయాయి. కొత్తగా అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నూత న పారిశ్రామిక విధానాన్ని ప్రవేశపెట్టనున్నట్టు ప్రకటించడంతో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ఎదురుచూస్తున్నారు. తాజాగా, పార్లమెంట్ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల కావడంతో నూతన పారిశ్రామిక విధానం మరో రెండు మూడు నెలల వరకు రాకపోవచ్చని అధికార వర్గాలు చెబుతున్నాయి.

రాష్ట్ర విభజనకు ముందు పెట్టుబడుల విషయంలో తీవ్ర వివక్షకు గురైన తెలంగాణ.. ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించాక అన్ని రంగాల్లో పరుగులు తీసింది. పారిశ్రామిక రంగంలో తెలంగాణను దేశంలోనే అగ్రస్థానానికి చేర్చాలన్న సంకల్పంతో గత కేసీఆర్ ప్రభుత్వం టీఎస్–ఐపాస్ పేరుతో నూతన చట్టాన్ని ప్రవేశపెట్టింది. దీంతో గత పదేండ్లలో రాష్ట్రానికి దాదాపు రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు, 20 లక్షలకుపైగా కొత్త ఉద్యోగ అవకాశాలు లభించాయి. అనంతరం సీఎం రేవంత్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధిని వేగవంతం చేసేందుకు నూతన విధానాన్ని ప్రవేశపెడతామని ప్రకటించింది. కానీ, ఇంతవరకు ఆ పాలసీని ప్రవేశపెట్టకపోగా, గతంలో యూనిట్లు ఏర్పా టు చేసుకున్నవారికి సైతం రాయితీలను విడుదల చేయడంలేదు. దీంతో దాదాపు రూ.3,500 కోట్ల మేరకు సబ్సిడీ బకాయిలు పేరుకుపోయాయి.

**కేంద్ర పథకాలు సైతం అందని పరిస్థితి**

కొత్తగా పరిశ్రమలు ఏర్పాటు చేసుకునేవారికి కేంద్ర ప్రభుత్వం సైతం వివిధ పథకాల కింద రాయితీలు అందిస్తున్నది. ఆహారశుద్ధి, ఔషధాలు, వస్త్రాలు, లెదర్, ఎలక్ట్రానిక్స్, వ్యవసాయ అనుబంధ పరిశ్రమలకు విరివిగా ప్రోత్సాహకాలను అందజేయడంతోపాటు క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం కింద నూతన పారిశ్రామికవాడల ఏర్పాటునకు చేయుతనిస్తున్నది. అయితే, కేంద్రం అమలుచేసే పథకాలకు కూడా రాష్ట్ర ప్రభుత్వమే నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తున్నది. పరిశ్రమలకు కేంద్రం అందించే రాయితీలను రాష్ట్ర ప్రభుత్వమే బ్యాంకుల ద్వారా పంపిణీ చేయాల్సి ఉన్నది. కానీ, గత కొన్ని నెలల నుంచి రాష్ట్రంలో కొత్త పరిశ్రమలకు అనుమతులు నిలిచిపోవడంతో కేంద్ర పథకాలు సైతం అందడం లేదు. దీంతో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు అయోమయం లో కొట్టుమిట్టాడుతున్నారు.

**అనుమతులు లేక.. రుణాలు రాక**

సాధారణంగా ప్రభుత్వ ప్రోత్సాహకాలు, బ్యాంకు రుణాలు లేకుండా పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు ఎవరూ ముందుకురారు. పరిశ్రమల శాఖ అనుమతులు ఉన్న యూనిట్లకే బ్యాంకు రుణాలు మంజూరవుతాయి. టీఎస్–ఐపాస్ ద్వారా దరఖాస్తు చేసుకున్న పారిశ్రామికవేత్తలకు అర్హతలను బట్టి రాయితీ ధరతో భూములను కేటాయిస్తారు. ఇలా భూములు పొందినవారికే సులభంగా రుణాలు ఇస్తారు. ప్రభుత్వ రాయితీలు, ప్రోత్సాహకాలను పొందేందుకు కూడా అనుమతులు తప్పనిసరి. కానీ, రాష్ట్రంలో గత ఐదు నెలల నుంచి కొత్త పరిశ్రమలకు అనుమతులు ఇవ్వకపోవడం, భూకేటాయింపులను నిలిపివేయడంతో దరఖాస్తుదారులకు ఎదుచూపులు తప్పడంలేదు.

**నూతన పాలసీ వచ్చేవరకూ ఆగాల్సిందే**

రాష్ట్రంలో కొత్త పారిశ్రామిక యూనిట్లు ఏర్పాటు చేసుకోవాలనుకునేవారు నూతన పారిశ్రామిక విధానం వచ్చేవరకు వేచిచూడక తప్పని పరిస్థితి నెలకొన్నది. రాయితీలపై ప్రభుత్వం కొత్త పాలసీని తీసురావాలన్న యోచనలో ఉన్నదని, ఎంపీ ఎన్నికలు పూర్తయ్యాక ఈ విధానాన్ని ప్రకటించే అవకాశమున్నదని అధికారులు చెప్తున్నారు. నూతన పారిశ్రామిక విధానానికి సంబంధించిన ముసాయిదా ఇప్పటికే సిద్ధమైందని, దీన్ని ప్రభుత్వం ఆమోదించాల్సి ఉన్నదని చెబుతున్నారు.

# పిచ్చుకల్ని రక్షించుకోవాలి

**- పిచ్చుకల దినోత్సవంలో ఎంసీ పర్గెయిన్**
**- కేబీఆర్ త్రూ లెన్స్ ఐస్, వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులు**



హైదరాబాద్: పర్యావరణ సమతుల్యత కోసం పిచ్చుకల్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్(వన్యప్రాణి), చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ ఎంసీ పర్గెయిన్ అన్నారు.

హైదరాబాద్‌లోని కేబీఆర్ పార్కులో అంతర్జాతీయ పిచ్చుకల దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. చిత్రలేఖనం, డ్రాయింగ్, వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఆయన బహుమతులు, ప్రశంసాపత్రాలను అందజేశారు. కేబీఆర్ పార్కు 25వ వార్షికోత్సవం సందర్భంగా 'కేబీఆర్ త్రూ లెన్స్ ఐస్' కార్యక్రమం ద్వారా పార్కులోని విభిన్న వృక్ష, జంతుజాలాలను తమ కెమెరాల్లో ఫొటోగ్రాఫర్లు బంధించారు. మొక్కలు, జంతువులు, ప్రకృతి, వ్యక్తులు అనే నాలుగు కేటగిరీల్లో తమ ఎంట్రీలను అందజేశారు. అందులో విజేతలకు బహుమతులను, సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. కార్యక్రమంలో చార్మినార్ సర్కిల్ అటవీ సంరక్షణాధికారి శివాని డోగ్రా, డెక్కన్ పక్షుల సంస్థ నిర్వాహకులు సురేఖ, స్వచ్ఛంధ సంస్థల నిర్వాహకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గిరిజన వ్యతిరేక విధానాలపై పోరాడుదాం

**గిరిజన సంఘాల నేతలు**




హైదరాబాద్: ఠానూ నాయక్ స్ఫూర్తితో గిరిజన వ్యతిరేక విధానాలపై పోరాడుదామని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. ఠానూ నాయక్ 74వ వర్ధంతి సందర్భంగా తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.ధర్మానాయక్ అధ్యక్షతన బుధవారం హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ భంగ్యా భూక్యా మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో పటేల్ సైన్యం పారిపోయిన దొరలను వెంట బెట్టుకుని వేలాది మంది పోరాట వీరులను చంపేసిందని తెలిపారు. ఆ సైన్యం ఠానూ నాయక్‌ను బంధించి దళ నాయకుల ఆచూకీ చెప్పాలని ఎంతో హింసించిందని ఆవేదన వ్యక్తం చేశారు. అయినా చెప్పకపోవడంతో అతని ధైర్య సాహసాలను చూసి సైన్యం చంపకుండా వదిలివేశారని తెలిపారు. మతాలు, కులాలు, ప్రాంతాలకు అతీతంగా జరిగిన ఆ పోరాటాన్ని బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు వక్రీకరించి ఓట్ల రాజకీయానికి పాల్పడుతున్నాయని విమర్శించారు.

గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీరాం నాయక్ ఈ సందర్భంగా తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. రాజ్యాంగంలోని గిరిజన హక్కులు, చట్టాలపై గతంలో ఎన్నడూ లేనివిధంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దాడిని తీవ్రతరం చేసిందని విమర్శించారు. గిరిజన తెగల ఆహారపు అలవాట్లు, సంస్కృతి, ఆచారాలపై ఆధిపత్య మనువాద సంస్కృతిని బలవంతంగా రుద్ది హైందవీకరించే ప్రయత్నం చేసిందని తెలిపారు. షెడ్యూల్ ప్రాంతాల్లో గిరిజనులకు ఉన్న హక్కులను కాలరాస్తూ గిరిజనేతరులకు భూమిపై హక్కులు కల్పించేందుకు వీలుగా చట్టాలను రద్దుచేసేందుకు రంగం సిద్ధం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ, దానికి మద్దతునిస్తున్న పార్టీలను ఓడించాల్సిన బాధ్యత గిరిజన తెగలపై ఉందని విజ్ఞప్తి చేశారు. కొన్ని ముఖ్యమైన గిరిజన డిమాండ్లపై డిక్లరేషన్‌ను ఈ సందర్భంగా ప్రవేశపెట్టారు.

కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు దాస్ రాంనాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు భూక్యా సంజీవ్ నాయక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజు నాయక్, ప్రొఫెసర్ శంకర్ , కాంగ్రెస్ యస్ టీ సెల్ నాయకులు విజయబాయి, ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్, టోరి గోరి బంజారా ఛానల్ జర్నలిస్ట్ అశోక్ రాథోడ్, కళ్యాణ్, తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి భూక్యా వీరభద్రం, ఎం.రవి నాయక్, కె.శంకర్, భూక్యా హరి, వి.రామ్ కుమార్, బాల్యా నాయక్, వెంకట్రామ్ నాయక్, రఘు నాయక్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# ప్రశ్నలు బయటికి.. జవాబులు లోపలికి.. టెన్త్ పేపర్ లీక్!

**పదో తరగతి పరీక్షల్లో మాస్ కాపీయింగ్**
**ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్‌లో కలకలం**
**సోషల్ మీడియాలో ఆడియో, వీడియో వైరల్**
**పూర్తి వివరాలు తెప్పించుకున్న కలెక్టర్**

హైదరాబాద్: పదో తరగతి పరీక్షల్లో మాస్‌కాపీయింగ్ జరుగుతున్నదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పరీక్ష ప్రారంభం కాగానే ప్రశ్నాపత్రంలోని ప్రశ్నలను తెల్లకాగితం మీద రాసి బయటకు తీసుకొని రావడం, వాటికి ఉపాధ్యాయులతో జవాబులు రాయించి తిరిగి విద్యార్థులకు చేరవేయడం, పార్ట్–బీలోని ప్రశ్నలకు ఉపాధ్యాయులే జవాబులు డిక్టేట్ చేయడం లాంటి సంఘటనలు జరుగుతున్నాయని ఆరోపణలున్నాయి. ప్రైవేట్ పాఠశాలల నిర్వాహకులు ఇన్విజిలేటర్లను మచ్చిక చేసుకొని మాస్ కాపీయింగ్ వ్యవహారం నడిపిస్తున్నారనే విమర్శలొస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఒక పరీక్షా కేంద్రం వద్ద జరిగిన తతంగాన్ని ఆడియో, వీడియో రూపంలో రికార్డు చేసి, సోషల్‌మీడియాలో వైరల్ చేయడం కలకలం సృష్టించింది.

విశ్వసనీయ వర్గాల కథకం ప్రకారం.. ఆదిలాబాద్ జిల్లా ఉ ట్నూర్‌లోని జడ్పీహెచ్ఎస్‌లోని సెంటర్ కేంద్రంగా మాస్ కాపీయింగ్ జరిగినట్టు సమాచారం. పదో తరగతి విద్యార్థులకు మంగళవారం హిందీ పేపర్ పరీక్ష నిర్వహించారు. ఉట్నూర్ జడ్పీహెచ్ఎస్ పరీక్షాకేంద్రం నుంచి కొంతమంది సిబ్బంది ప్రశ్నపత్రంలోని ప్రశ్నలను తెల్లకాగితంపై రాసుకొని బయటికి తీసుకొచ్చారు.

సంబంధిత సబ్జెక్టు టీచర్ ఒకరు తన ఇంటి వద్ద వాటికి ఆన్సర్లు రాసిచ్చి, విద్యార్థులకు చేరవేశారని తెలుస్తున్నది. వీడియోలో కనిపిస్తున్న ఆ టీచర్ మైనార్టీ గురుకుల ఉపాధ్యాయుడని విశ్వసనీయవర్గాలు తెలిపాయి. ఈ ఆడియోకు సంబంధించిన పూర్తి వివరాలను కలెక్టర్ తెప్పించుకున్నారని, తదుపరి చర్యలు తీసుకుంటారని స్థానిక విద్యాశాఖ అధికారులు పేర్కొన్నారు. అయితే, ఈ సంఘటనపై ఆరా తీసేందుకు, వివరణ కోరేందుకు 'నమస్తే తెలంగాణ' ప్రతినిధి ప్రయత్నించగా.. ఆదిలాబాద్ డీఈవోతోపాటు ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ కృష్ణారావు ఫోన్ ఎత్తలేదు. ఈ ఘటన మంగళవారం జరగగా బుధవారం వరకు ఎస్సెస్సీ బోర్డు నుంచి కూడా వివరణ వెలువడలేదు. బోర్డుకు చెందిన ఒక అధికారి ఫోన్‌లో మాట్లాడుతూ.. ఉట్నూర్‌లో పరీక్షాకేంద్రం పైకప్పు కూలి విద్యార్థి గాయపడ్డ ఘటన తప్ప ఆడియో, వీడియోలు బయటకొచ్చిన విషయం తనకు తెలియదని.. కనీస సమాచారంలేదని చెప్పారు. సోషల్ మీడియాలో వైరల్‌కావడంపై స్థానిక పోలీసులను ఆరా తీయగా, తమకు ఈ విషయంలో ఫిర్యాదు అందలేదని, విద్యాశాఖ అంతా చూసుకుంటుందని పేర్కొన్నారు.

**ఫలితమివ్వని సీఎం హెచ్చరికలు**

విద్యాశాఖ తన వద్దనే ఉన్నదని, పేపర్ లీకేజీలతో ప్రభుత్వాలు పడిపోయిన సందర్భాలు ఉన్నాయని, కాబట్టి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన హెచ్చరికలను క్షేత్రస్థాయి సిబ్బంది అంత సీరియస్‌గా తీసుకోవడం లేదనడానికి తాజా ఆడియో, వీడియోలే నిదర్శనమని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ ఘటన పూర్వాపరాలు బయటికొస్తే ఎవరి మీద వేటు పడుతుందో? ఎవరిపై చర్యలు తీసుకుంటారో? అన్న టెన్షన్ ఉన్నతాధికారులను పీడిస్తున్నది.

**నిబంధనలున్నా సరే..**

నిరుడు కూడా పదో తరగతి ప్రశ్నపత్రాలు సెల్‌ఫోన్లల్లో ప్రత్యక్షమవ్వడంతో ఈ సారి అధికారులు కఠిన ఆంక్షలు విధించారు. పరీక్ష కేంద్రాల వద్ద సెల్‌ఫోన్లను అనుమతించడం లేదు. దీంతో పలుచోట్ల ప్రశ్నలను తెల్లకాగితాల మీదనే రాసి బయటకు తీసుకొస్తున్నారని, ఆయా జవాబులను సంబంధిత ఉపాధ్యాయుల చేత రాయించుకొని విద్యార్థులకు పంపిస్తున్నారనే ఆరోపణలున్నాయి.

ఇంత జరుగుతున్నా సెంటర్ చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్‌మెంటల్ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి. పరీక్ష రోజున సబ్జెక్టు టీచర్లు పరీక్షాకేంద్రాల్లో ఉండకూడదని, విధుల్లో ఉన్న వారెవరూ పరీక్షాకేంద్రం దాటి బయటకు వెళ్లరాదనే నిబంధనలను ఖాతరు చేయకపోవడం వల్లనే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది.

# ఇజ్రాయెల్‌కు ఎదురుదెబ్బలు



రఫా: ఇజ్రాయెల్ ఉక్కిబిక్కిరవుతోంది. ఒకవైపు భూతల దాడులు మొదలైనప్పటి నుంచి హమాస్ మిలిటెంట్ల నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదురవుతుండగా.. మరోవైపు అంతర్జాతీయ సమాజం క్రమంగా విచక్షణా రహిత దాడులను నిరసిస్తూ దూరమవుతోంది. ఈ ఘటనలు ఆ దేశానికి మింగుడుపడనివే. గాజాపై వైమానిక దాడుల విషయంలో ఇజ్రాయెల్‌ను అమెరికా అధ్యక్షుడు బైడెన్ మంగళవారం గట్టిగానే హెచ్చరించారు. పౌర మరణాలను తగ్గించకపోతే ప్రపంచ దేశాల మద్దతు కోల్పోవాల్సి వస్తుందని స్పష్టం చేశారు. ఉత్తర గాజాలో జరిగిన ఆకస్మిక దాడిలో 9 మంది ఇజ్రాయెల్ సైనికులు మరణించారు. మరోచోట ఒకరు మృతి చెందారు. దీంతో ఇప్పటిదాకా 115 మంది ఇజ్రాయెల్ సైనికులు యుద్ధంలో మరణించారు. భూతల దాడులు మొదలైనప్పటి నుంచి ఇప్పటిదాకా జరిగిన పోరాటంలో ఇజ్రాయెల్‌కు అతి పెద్ద దెబ్బ తగిలింది. మంగళవారం షెజాయాలో సైన్యంపై జరిగిన ఆకస్మిక దాడిలో ఇద్దరు కమాండర్లుసహా 9 మంది సైనికాధికారులు మృతి చెందారు. చనిపోయిన వారిలో గొలానీ బ్రిగేడ్ కమాండర్ల బృందం అధిపతి ఇజ్హాక్ బెన్ (44) ఉన్నారు. మిగిలిన వారిలో ఒక కర్నల్, కమాండర్లు, మేజర్ తదితరులున్నారు. యుద్ధం మొదలైనప్పటి నుంచి ఇజ్రాయెల్‌కు గట్టిగా మద్దతు పలుకుతూ వస్తున్న అమెరికా మాట తీరులో మార్పు వస్తోంది. విచక్షణా రహిత బాంబు దాడులతో అంతర్జాతీయంగా మద్దతు కోల్పోవాల్సి వస్తుందని స్వయంగా అమెరికా అధ్యక్షుడే మంగళవారం ఇజ్రాయెల్‌ను హెచ్చరించారు. కాల్పుల విరమణ పాటించాలని ఐక్యరాజ్య సమితి డిమాండు చేసిన కొద్ది గంటల వ్యవధిలోనే బైడెన్ స్పందించడం గమనార్హం. 'ఇజ్రాయెల్ తన భద్రత విషయంలో అమెరికాపై ఆధారపడొచ్చు. కానీ ఇప్పుడు అమెరికా కంటే కూడా మిగిలినవారి మద్దతు ఆ దేశానికుంది. ఐరోపా దేశాలన్నీ వెంట నిలుస్తున్నాయి. కానీ ఆ మద్దతును ఇజ్రాయెల్ క్రమంగా కోల్పోతోంది' అని బైడెన్ వ్యాఖ్యానించారు. ప్రధాని నెతన్యాహు దీనిని అర్థం చేసుకుంటారని అనుకుంటున్నానని, కానీ ఆ దేశ వార్ కేబినెట్ స్పందిస్తుందనుకోవడం లేదని పేర్కొన్నారు. ఇళ్లలోనే గాజా ప్రజలను ఉంచి దాడులు చేయడంద్వారా అణచివేయడాన్ని ఆపాలని సూచించారు. 2001 సెప్టెంబరు 11న తమపై తీవ్రవాద దాడి జరిగిన తర్వాత తాము అతిగా స్పందించి తప్పులు చేసినట్లుగా ఇప్పుడు ఇజ్రాయెల్ చేయొద్దని హితవు పలికారు.

# ఆధార్ సర్వీస్ సెంటర్లకు హెచ్చరిక..

# అధికంగా వసూలు చేస్తే ఫైన్ పడుద్ది జాగ్రత్త!




ప్రతి భారతీయ పౌరుడికి గుర్తింపు ఆధార్ కార్డు. ఇది చాలా ముఖ్యమైన డాక్యుమెంట్. దీనిలో ఉండే వ్యక్తుల ప్రాథమిక సమాచారం ఆధారంగానే అన్ని ప్రభుత్వ పథకాలు పొందుకోగలరు.సాధారణంగా ఆధార్ కార్డులో వ్యక్తుల పేరు, పుట్టిన తేదీ, తండ్రి పేరు, చిరునామా ఉంటుంది. ఇవన్నీ సక్రమంగా ఉండాలి. ఏమాత్రం తేడా ఉన్నా సరిచేసుకోవాలి. అలాగే గత పదేళ్లలో ఒక్కసారి కూడా ఆధార్ కార్డులోని వివరాలు అప్ డేట్ చేసుకోకపోతే.. ప్రస్తుతం ఒకసారి కేవైసీ అప్ డేట్ చేసుకోవాలని ప్రభుత్వం సూచిస్తోంది. ఆధార్ కార్డులను నిర్వహించే భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ(యూఐడీఏఐ) కూడా ఇదే విషయాన్ని కార్డుదారులకు తెలియజేస్తోంది. ఇది తప్పనిసరిగా కాకపోయిన ఓ సారి ఆధార్ అప్ డేట్ చేసుకోవడం మంచిదని సూచిస్తోంది. పైగా డిసెంబర్ 14 వరకూ ఆధార్ అప్ డేట్ ఏదైనా ఉచితంగా చేసుకొనే వెసులుబాటు ఉంది. ఈ రోజు దాటితే ప్రతి సర్వీస్ కి కొంత చార్జ్ వసూలు చేస్తారు. అయితే అది నిర్ధేశిత మొత్తంలోనే ఉంటుంది. అంతకు మించి వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని కేంద్రం హెచ్చరించింది. ఆధార్ సర్వీసులకు నిర్ధేశిత మొత్తం కంటే అధికంగా వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కేంద్ర ప్రభుత్వం హెచ్చరించింది. ఈ విషయం తమ దృష్టికి వస్తే ఆపరేటర్ ను సస్పెండ్ చేయడంతో పాటు వారిని నియమించిన రిజిస్ట్రార్ కు రూ. 50వేల జరిమానా విధిస్తామని చెప్పింది. లోక్ సభలో అడిగిన ఓ ప్రశ్నకు ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ సహాయమంత్రి రాజీవ్ చంద్రశేఖర్ ఈ మేరకు సమాధానం ఇచ్చారు. ఈ అంశంపై కార్డుదారులు ఎవరైనా ఫిర్యాదు చేయొచ్చని సూచించారు. అందుకోసం యూఐడీఏఐ కి మెయిల్ ద్వారా గానీ లేదా 1947 నంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయొచ్చని ఆయన వివరించారు. ప్రస్తుతం పుట్టిన వెంటనే ఆధార్ కార్డు కోసం అందరూ దరఖాస్తు చేస్తున్నారు. అయితే కొంత కాలం క్రితం ఆ పరిస్థితి లేదు. ఎప్పుడో ఆధార్ క్యాంపులో కార్డు తీసుకున్నారనుకోండి. ఈ మధ్యలో మీరు ఊరు మారినా, ప్రాంతం మారినా అప్పుడు మీరు కార్డులో అడ్రస్ కూడా మార్చుకోవాల్సి ఉంటుంది. ఎందుకంటే దీనిలో అడ్రస్ ఆధారంగానే పాన్ కార్డు, ఆధార్, పాస్ పోర్ట్ వంటి అనేక డాక్యుమెంట్లు మంజూరు అవుతాయి. అలాగే కార్డు తీసుకునే సమయంలో మీరు మీ ఫింగర్ ప్రింట్స్, ఐరిష్ వంటివి ఇస్తారు. ఎక్కువ ఏళ్లు గడిచిపోతే అవి సరిగా తీసుకోవు. అందుకే కనీసం పదేళ్లకు ఒకసారైనా డెమోగ్రాఫిక్స్((పేరు, డేట్ ఆఫ్ బర్త్, జెండర్, అడ్రస్) అప్ డేట్ చేసుకోవాలని యూఐడీఏఐ సూచిస్తోంది. దీని వల్ల కార్డుదారులకు ప్రయోజనం చేకూరుతుంది.

## వసుంధర రాజే, శివరాజ్‌ల భవితవ్యం ఏంటి.?

# జేపీ నడ్డా ఆసక్తికర వ్యాఖ్యలు..



**న్యూఢిల్లీ:** రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లలో కొత్త భారతీయ జనతా పార్టీ కొత్త నాయకత్వాన్ని ప్రకటించింది. మధ్యప్రదేశ్‌లో మోహన్ యాదవ్‌ను, రాజస్థాన్‌లో భజన్‌లాల్ శర్మను, ఛత్తీస్‌గఢ్‌లో విష్ణు సాయిని పార్టీ ముఖ్యమంత్రి చేసింది.మూడు రాష్ట్రాల్లో కొత్త ముఖాల ఎన్నిక తర్వాత పాత నేతలు వసుంధర రాజే, శివరాజ్ సింగ్ చౌహాన్, రమణ్ సింగ్‌ల భవిష్యత్తుపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా తన భవిష్యత్ పాత్ర గురించి, పార్టీ ద్వారా కొత్త ముఖ్యమంత్రుల ఎంపిక ప్రక్రియ గురించి వివరించారు.ఈ విషయమై జేపీ నడ్డా మాట్లాడుతూ.. ముగ్గురు మాజీ సీఎంలు పార్టీ సీనియర్ నాయకులన్న జేపీ వారి స్థాయిలకు అనుగుణంగా వారి విధులు ఉంటాయన్నారు. పార్టీలో ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం కల్పించామన్నారు. సీనియర్ పదవులకే కాకుండా అట్టడుగు స్థాయిలో కూడా నాయకుడిని ఎంపిక చేసేందుకు తమ పార్టీ విస్తృతంగా పరిశోధన చేస్తుందని నడ్డా చెప్పుకొచ్చారు. కార్యకర్తలందరినీ పార్టీ నిశితంగా పరిశీలిస్తున్నారన్నారు. వారి బ్యాగ్రౌండ్‌తో పాటు వారు చేసే ప్రతీ పనిపై తమకు అవగాహన ఉంటుందన్నారు. ఇందు కోసం తమ పార్టీకి భారీ డేటా బ్యాంక్ ఉందన్న జేపీ, ఈ డేటాను ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తామని చెప్పుకొచ్చారు.ఇక ముఖ్యమంత్రి ఎంపిక విషయమై నడ్డా మాట్లాడుతూ.. ఎన్నికల తేదీలు ప్రకటించిన నాటి నుంచే ముఖ్యమంత్రి ఎంపిక ప్రక్రియ ప్రారంభమైంది. అభ్యర్థులకు టిక్కెట్లు ఇచ్చిన వెంటనే.. తమ నాయకుడు ఎవరనే దానిపై ప్రక్రియ ప్రారంభించామన్నారు. ఇది ఒక నిరంతర ప్రక్రియన్న జేపీ నడ్డా%ో% ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత ఈ ట్రెండ్ జోరందుకుందన్నారు. ఈ విషయమై లోతైన సంప్రదింపులు ఉన్నాయన్న జేపీ.. కేబినెట్ ఎంపికకు కూడా ఇదే వర్తిస్తుందన్నారు.ఇదిలా ఉంటే మూడు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అద్భుత ప్రదర్శన కనబరిచిన విషయం తెలిసిందే. మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లలో బీజేపీ పార్టీ ప్రభుత్వాలను ఏర్పాటు చేసింది. మధ్యప్రదేశ్‌లో 163, రాజస్థాన్‌లో 115, ఛత్తీస్‌గఢ్‌లో 54 స్థానాల్లో బీజేపీ విజయం సాధించింది. మధ్యప్రదేశ్‌లో బీజేపీ తిరిగి ప్రభుత్వాన్ని చేజిక్కించుకోగా, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లలో కాంగ్రెస్‌ను అధికారానికి దూరం చేసింది.

# చరిత్ర మరిచిన చరితార్థుడు..

భారత స్వాతంత్ర్య పోరాటంలో ఎందరో ఎన్నో త్యాగాలు చేశారు. అందులో కొందరు గుర్తింపు లేకుండా పోయారు. ఆలాంటి వారిని సందర్భం వచ్చినప్పుడల్లా గుర్తు చేసుకోవాల్సిన అవసరం అనివార్యంగా ఉంది.భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లను ఉరితీసిన రెండు రోజుల తరువాత, మరొక అమర వీరుడు భారత దేశం కోసం తన ప్రాణాలను అర్పించాడు. 40ఏళ్ల వయసులో ఒక లక్ష్యం కోసం ప్రాణాలను పోగొట్టుకున్న అసలు సిసలైన దేశ భక్తుడు. అయితే దురదృష్ట వశాత్తూ చాలామంది ఆయనను, ఆయన త్యాగాన్ని మరచి పోయారు. ఆయన భగత్ సింగ్ లాంటి విప్లవ వీరులతో కలిసి పోరాడిన స్వాతంత్ర్య పోరాట యోధుడు, పాత్రికేయుడు, భారత జాతీయ కాంగ్రెస్ నాయకుడు, జాతీయోద్యమ కారుడు. అను వాదకుడు, ముఖ్యంగా హిందీ వార్తాపత్రిక "ప్రతాప్" వ్యవస్థాపక సంపాదకుడిగా సుపరిచితుడు. ఒక వార్తా పత్రిక వేదికగా,18 సంవత్సరాల పాటు బ్రిటిష్ వలస పాలనపై రాజీ లేని పోరు సల్పి పోరాడిన దమ్మున్న ఎడిటర్. విద్యార్థి ఆయనే గణేశ్ శంకర్ విద్యార్థి. అరుదైన వ్యక్తిత్వం కలిగిన గణేష్ శంకర్ తనకు తానే తన పేరు చివర "విద్యార్థి" (జ్ఞానాన్ని కోరేవాడు) అనే పదాన్ని చేర్చుకున్నాడు. గణేశ్ శంకర్ విద్యార్థి (26 అక్టోబర్ 1890– 25 మార్చి 1931) ఫతేపూర్ జిల్లా హాథ్‌గావ్ అనే గ్రామంలో ఒక క్షత్రియ కుటుంబంలో జన్మించాడు. మంగోలి అనే గ్రామంలో ఒక మాధ్యమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేసే తండ్రి జయ నారాయణ్ శిక్షణలో ప్రాథమిక విద్యను అభ్యసించి తర్వాత మంగోలి, విదిశలలో హైస్కూలు విద్య చదివాడు. పేదరికం కారణంగా చదువు కొనసాగించ లేక గుమాస్తాగా, అధ్యాపకునిగా కాన్పూరులో పనిచేశాడు. ప్రజా జీవితం పట్ల, జర్నలిజం పట్ల ఆసక్తి కలిగివుండి జాతీయోద్యమం పట్ల ఆకర్షితుడయ్యాడు. విప్లవ భావాలను ప్రచారం చేస్తున్న కర్మయోగి, స్వరాజ్య అనే హిందీ ఉర్దూ పత్రికలకు ఆయన పంపిణీ దారుగా పనిచేస్తూ క్రమేపీ ఆ పత్రికలలో రచనలు చేయడం ప్రారంభించాడు. ఆ క్రమంలో "విద్యార్థి" అనే కలం పేరును పెట్టు కున్నాడు. ఆయన ప్రతిభ చూసి పండిట్ మహావీర్ ప్రసాద్ ద్వివేది 1911లో తన హిందీ సాహిత్య మాసపత్రిక "సరస్వతి"లో ఉప సంపాదకునిగా ఉద్యోగం ఇచ్చాడు. అయితే సాహిత్యం కంటే వర్తమాన విషయాలు, రాజకీయాలలో ఉన్న ఆసక్తితో హిందీ రాజకీయ వారపత్రిక "అభ్యుదయ"లో ఉప సంపాదకునిగా ఆయన చేరాడు. 1913లో కాన్పూరుకు తిరిగి వచ్చి పాత్రికేయుడిగా, స్వాతంత్ర్య సమర యోధుడిగా తన జీవితాన్ని మలుచు కున్నాడు. "ప్రతాప్" అనే విప్లవాత్మక వారపత్రికను స్థాపించి తను మరణించే వరకు 18 సంవత్సరాలపాటు నడిపాడు.

# డబ్బులు ఊరకే పంపేయకండి..!



ఆండ్రాయిడ్ ఫోన్లు వచ్చాక సోషల్ మీడియా ప్రపంచం పెద్దది అయ్యింది. అందులో ఫేస్‌బుక్ ఒకటి. దీన్ని చిన్న పిల్లల దగ్గర నుంచి పెద్దవాళ్ల వరకు అందరూ వాడుతున్నారు. అందులో చాలా మంది ప్రొఫైల్ పిక్చర్‌గా వ్యక్తిగత ఫొటోలు పెట్టుకుంటారు. దాంతో తెలిసిన వారందరూ ఫ్రెండ్స్ లిస్టులో ఉంటారు. ఈ నేపథ్యంలోనే సైబర్ నేరగాళ్లు ఆన్‌లైన్ మోసాలకు పాల్పడుతున్నారు. ఫేక్ అకౌంట్ ద్వారా డబ్బులు అడుగుతున్నారు. దాంతో చాలామంది తాము డబ్బులు పోగొట్టుకున్నామని పోలీసులను ఆశ్రయిస్తున్నారు. అందుకే ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి. గుంటూరుకు చెందిన రఘుకు కొన్ని రోజుల క్రితం ఫేస్‌బుక్ మెసెంజర్‌కు ఒక మెసేజ్ వచ్చింది. అది తన ఫ్రెండ్ మధు పంపించారు. దాంతో రాఘు స్పందిస్తూ రిప్లే ఇచ్చాడు. హాయ్! అని పలకిరిస్తూ... 'అర్జెంట్‌గా డబ్బు కావాలి. హెల్ప్ చెయ్యి,' అంటూ బ్యాంకు అకౌంట్ వివరాలు పంపించాడు. దాంతో రఘు రూ. 5 వేలు ట్రాన్స్‌ఫర్ చేశాడు. 'డబ్బు పంపించాను. చేరాయా?' అని రఘు తిరిగి అడగ్గా, మధు నుంచి సమాధానం లేదు. అప్పటివరకూ చేసిన ఛాటింగ్ మెసెజ్‌లు కూడా లేవు. దాంతో తాను మోసపోయినట్లు గ్రహించాడు రఘు. వెంటనే మధుకు ఫోన్ చేసి అసలు విషయం చెప్పాడు. తాను ఎవరినీ డబ్బులు అడగలేదని మధు చెప్పాడు. దాంతో రఘు పోలీసులను ఆశ్రయించాడు.సైబర్ నేరగాళ్లు మధు ఫొటోను డౌన్లోడ్ చేసుకుని, మధు ప్రొఫైల్ నేమ్‌లు ఒకేలా ఉండేలా కొత్త అకౌంట్‌ను క్రియేట్ చేశారు. తన స్నేహితులుగా ఉన్న వ్యక్తులను టార్గెట్‌గా చేసుకుని చాటింగు చేశారు. 'అర్జెంట్‌గా డబ్బు కావాలని, గూగుల్ పే ద్వారానైనా, ఫోన్ పే ద్వారానైనా పంపించాలని మెసేజ్ పెట్టారు. ఆలోచించకుండా డబ్బు పంపినవారు మోసపోయారు. ఇలాంటి మోసాలు ఈ మధ్య కాలంలో ఎక్కువయ్యాయి. డబ్బు పోగొట్టుకున్న వారు ఈ విషయం బయటకు చెబితే హేళన చేస్తారని భయపడి కిక్కురుమనటం లేదు. ఫిర్యాదులు అందిన సందర్భంలో నేరగాళ్లను ఎంత పట్టుకుందామన్నా వారి వివరాలు ఏవీ దొరకడం లేదు. అందుకే ఫేస్‌బుక్‌లో వస్తున్న ప్రతి ఒక్క మెసేజ్‌కి రిప్లే ఇవ్వకుండా ఉండటమే మంచిది. బ్యాంకు అకౌంట్, ఫోన్ నెంబర్ వంటి విషయాలపై ఛాటింగ్ చేయకపోవడమే ఉత్తమం. ఒక వేళ డబ్బులు నిజంగానే అడిగితే, డబ్బులు పంపించే ముందు ఒకసారి ఆలోచించాలి. అసలు అవతలి వ్యక్తితో ఎంత మేరకు పరిచయం ఉంది? అతను నిజంగా అడుగుతున్నారా? అసలు అంత అవసరం ఉంటే ఫోన్ చేస్తారు కదా! ఇలా మెసెజ్ ఎందుకు చేస్తారు? అని ఒక నిమిషం ఆలోచించి అవతల వ్యక్తికి ఫోన్ చేసి కనుక్కోవాలి. అప్పుడే మోసాలకు చెక్ పెట్టొచ్చు.

# ఇజ్రాయెల్‌పై బైడెన్ అసంతృప్తి!





వాషింగ్టన్: గాజాలో పాలస్తీనియన్లపై ఇజ్రాయెల్ కొనసాగిస్తున్న దండయాత్రను అమెరికా అధ్యక్షుడు బైడెన్ తొలిసారిగా తప్పుబట్టారు. బుధవారం వాషింగ్టన్‌లో నిధుల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఇజ్రాయెల్ యుద్ధరీతిపై బైడెన్ మాట్లాడారు. ఇజ్రాయెల్ భద్రత అనేది అమెరికాతో ముడిపడి ఉంది. ఇన్నాళ్లూ ఐరోపా సమాఖ్య, యూరప్ దేశాలూ ఇజ్రాయెల్‌కు మద్దతుగా నిలబడ్డాయి. కానీ ఇప్పుడా పరిస్థితి నెమ్మదిగా మారుతోంది. గాజాపై ఇజ్రాయెల్ చేస్తున్న విచక్షణారహిత బాంబుదాడులే ఇందుకు ప్రధాన కారణం. మరి ఈ విషయం ఆ దేశ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుకు తెలుసో తెలీదో. గాజావ్యాప్తంగా ఇళ్లలో ఉన్న సాధారణ ప్రజానీకాన్ని చిదిమేస్తూ భవనాలపై దారుణ బాంబింగ్ కొనసాగుతోంది. ఈ దాడుల పర్వం మరికొన్ని వారాలు, నెలలపాటు కొనసాగుతుందని ఇజ్రాయెల్ సైన్యాధికారులే చెబుతున్నారు. అమా యక పాలస్తీనియన్ల భద్రత ఇప్పుడు ప్రమాదంలో పడింది" అని ఇజ్రాయెల్ భీకర గగనతల, భూతల దాడులను బైడెన్ ఆక్షేపించారు. ఈ విషయమై అమెరికా జాతీయ భద్రతా సలహాదారు జేక్ సలీవాన్ ఈ వారమే ఇజ్రాయెల్‌లో పర్యటించి భారీ దాడులకు ఎప్పుడు చరమగీతం పాడుతారనే దానిపై ఒక హామీ తీసుకోనున్నారు. " 2001 సెప్టెంబర్ 11 దాడుల తర్వాత అమెరికా అఫ్గాని స్తాన్‌లో యుద్ధానికి దిగింది.అమెరికా చేసిన ఇలాంటి అతి 'స్పందన' తప్పిదాల నుంచి ఇజ్రాయెల్ ఏమీ నేర్చుకున్నట్లు కనిపించట్లేదు. ఇది ఇలాగే కొనసాగితే అంతర్జాతీయ మద్దతును ఇజ్రాయెల్ కోల్పోతుంది" అని బైడెన్ హెచ్చరించారు. బైడెన్ వ్యాఖ్యలపై హమాస్ సాయుధసంస్థ ప్రతినిధి బీరుట్ నగరంలో మాట్లాడారు. "ఈ యుద్ధ విపరి ణామాలు ఇజ్రాయెల్‌లో త్వరలోనే కనిపిస్తాయి. అమెరికాలో అధ్యక్ష ఎన్నికల తర్వాత శ్వేతసౌధంలో బైడెన్ సీటు గల్లంతవుతుంది" అని హమాస్ రాజకీయవిభాగం నేత ఒసామా హమ్దాన్ వ్యాఖ్యానించారు.

# ఎంత ఒత్తిడి వచ్చినా.. వెనక్కి తగ్గేదే లేదు



టెల్అవీవ్: కాల్పుల విరమణకు అంగీకరించాల్సిందిగా అంతర్జాతీయంగా తమపై ఒత్తిడి పెరుగుతోందని, అయితే దాన్ని పట్టించుకోబోమని ఇజ్రాయెల్ స్పష్టం చేసింది.హమాస్ అంతమయ్యే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేసింది.

ఇందుకు చాలా నెలలు పట్టొచ్చని.. అయినా వెనక్కి తగ్గేది లేదని తెలిపింది. ఐరోపా దేశాల్లో క్రమంగా ఇజ్రాయెల్‌కు మద్దతు తగ్గే అవకాశం ఉందని అమెరికా అధ్యక్షుడు బైడెన్ హెచ్చరించిన నేపథ్యంలో అధ్యక్షుడు బెంజమిన్ నెతన్యాహు కీలక ప్రకటన చేశారు. తమపై అంతర్జాతీయ ఒత్తిడి ఉందని అంగీకరించారు. అయితే హమాస్‌తో పోరు మాత్రం ఆపే ప్రసక్తి లేదని తెలిపారు. గురువారం అమెరికా జాతీయ భద్రతా సలహాదారుడు జేక్ సలివాన్ ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు, రక్షణమంత్రి గ్యాలంట్‌తో సమావేశమయ్యారు. ఇజ్రాయెల్–పాలస్తీనా మధ్య సమస్య శాశ్వత పరిష్కారానికి పశ్చిమ దేశాలు సూచిస్తున్న రెండు దేశాల ఫార్ములాను తాము అంగీకరించబోమని కూడా ఇజ్రాయెల్ తేల్చి చెప్పింది. పాలస్తీనియన్లు ఇజ్రాయెల్‌ను దేశంగానే పరిగణించరన్న విషయాన్ని ప్రపంచం తెలుసుకోవాలని పేర్కొంది.

ఉత్తర గాజాలో జరిగిన ఆకస్మిక దాడిలో 9 మంది ఇజ్రాయెల్ సైనికులు మరణించారు. మరోచోట ఒకరు మృతి చెందారు. దీంతో ఇప్పటిదాకా 115 మంది ఇజ్రాయెల్ సైనికులు యుద్ధంలో మరణించారు. భూతల దాడులు మొదలైనప్పటి నుంచి ఇప్పటిదాకా జరిగిన పోరాటంలో ఇజ్రాయెల్‌కు అతి పెద్ద దెబ్బ తగిలింది.

## హమాస్ చర్యల వల్లే మళ్లీ గాజాలో బాంబులు..

# ఆగ్రహం వ్యక్తం చేసిన అమెరికా




జెరూసలెం: ఇజ్రాయెల్–హమాస్ మధ్య సంధి గడువు ముగిసిపోవడంతో గాజాలో మళ్లీ బాంబులు పేలుతున్నాయి. కాల్పుల విరమణ కోసం కుదిరిన ఒప్పందం నిలిచిపోవడానికి హమాస్ చర్యలే కారణమని అమెరికా నిందించింది. ఒప్పందం నిబంధనలను హమాస్ ఉల్లంఘించడం వల్లే మళ్లీ పేలుళ్లు మొదలయ్యాయని అమెరికా విదేశాంగశాఖ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ అన్నారు. జెరూసలెంలో జరిగిన దాడిని, సంధి ముగియకముందే హమాస్ వైపు నుంచి రాకెట్లు దూసుకురావడాన్ని ఆయన ప్రస్తావించారు. ఈ విరామం ఎందుకు ఆగిపోయిందో అందరూ అర్థం చేసుకోవడం ముఖ్యమన్నారు. 'కాల్పుల విరమణ గడువు ముగియడానికి ముందే హమాస్ దారుణమైన ఉగ్రదాడికి పాల్పడింది.

ఆ ఘటనలో ముగ్గురు వ్యక్తులు మరణించారు. పలువురు గాయపడగా.. అందులో అమెరికన్లు ఉన్నారు. అంతేగాకుండా మిలిటెంట్లు రాకెట్లను పేల్చారు. ఈ ప్రాంతంలో శాంతి నెలకొనాలన్నదే అమెరికా ఉద్దేశం. బందీల విడుదలపైనే మా దృష్టంతా ఉంది. అలాగే ఇజ్రాయెల్‌కు, అక్టోబర్ 7 లాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఆ దేశం చేసే ప్రయత్నాలకు మా మద్దతు ఎప్పటికీ ఉంటుందని ఇప్పటికే స్పష్టం చేశాం' అని తెలిపారు. అక్టోబర్ 24న ఇజ్రాయెల్–హమాస్ మధ్య గాజాలో కాల్పుల విరమణ, బందీల బదిలీ ఒప్పందం జరగడంతో వారం రోజుల పాటు దాడులు చోటుచేసుకోలేదు. తొలుత నాలుగు రోజులే ఒప్పందం చేసుకున్నప్పటికీ, అనంతరం బందీల విడుదల కోసం ఈ వ్యవధిని పెంచారు. సంధి ముగియకముందే హమాస్ వైపు నుంచి రాకెట్లు దూసుకురావడాన్ని ఆయన ప్రస్తావించారు. ఈ విరామం ఎందుకు ఆగిపోయిందో అందరూ అర్థం చేసుకోవడం ముఖ్యమన్నారు. 'కాల్పుల విరమణ గడువు ముగియడానికి ముందే హమాస్ దారుణమైన ఉగ్రదాడికి పాల్పడింది. ఆ ఘటనలో ముగ్గురు వ్యక్తులు మరణించారు.

# విషవాయువుతో ఇంధనం పొడి!

ప్రపంచవ్యాప్తంగా గాలిలోని కార్బన్‌డయాక్సైడ్‌ను తగ్గించాలని దాదాపు అన్నిదేశాలు చాలా సదస్సుల్లో ఏకవాక్కు చేస్తున్నాయి. కానీ ఆ విషవాయువును తగ్గించడంలో చర్చలపై చూపుతున్న శ్రద్ధ..ఆశించిన మేర చర్యలపై చూపడంలేదనేది అన్ని దేశాలకు మింగుడుపడని సత్యం. ఈ నేపథ్యంలో కార్బన్‌డయాక్సైడ్‌ను తగ్గించడానికి జరుగుతున్న చర్యలతోపాటు వాతావరణం నుంచి దాన్ని వెలికి తీయడానికి ఇంజినీర్లు ముమ్మరంగా కృషి చేస్తున్నారు. ఈ విషవాయువును సైతం వినియోగించుకునే విధంగా వివిధ పద్ధతులను కనుగొనాలని ప్రయత్నిస్తున్నారు. ఇందులో భాగంగా మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎంఐటీ), హార్వర్డ్ యూనివర్సిటీ పరిశోధకులు ముందడుగు వేశారు. కార్బన్ డయాక్సైడ్‌ను ఇంధనంగా మార్చే సమర్థ విధానాన్ని కనుగొన్నారు. ఇది కార్బన్ డయాక్సైడ్‌ను ద్రవ లేదా ఘన పదార్థం రూపంలోకి మారుస్తుంది. దీన్ని హైడ్రోజన్ లేదా మెథనాల్ మాదిరిగా ఉపయోగించుకోవచ్చు. ఫ్యూయెల్ కణాలకు శక్తిని అందించటానికి, విద్యుత్తు ఉత్పత్తికి వాడుకోవచ్చు. ప్రయోగశాల స్థాయిలోనే దీన్ని సాధించినప్పటికీ పెద్దఎత్తున అమలు చేయొచ్చని ఇంజినీర్లు చెబుతున్నారు. ఇళ్లకు ఉద్గార రహిత విద్యుత్తు, వేడిని అందించొచ్చని ఆశిస్తున్నారు. ఇది కార్బన్ డయాక్సైడ్‌ను 90% వరకు ఇంధనంగా మారుస్తుండటం



గమనార్హం. ఈ ప్రక్రియలో ముందుగా కార్బన్ డయాక్సైడ్‌ను మాధ్యమిక రూపంలోకి.. అంటే ద్రవ లోహ బైకార్బోనేట్‌గా మారుస్తారు. అనంతరం అణు, వాయు, సౌర విద్యుత్తు వంటి స్వల్ప కర్బన విద్యుత్తుతో పనిచేసే ఎలక్ట్రోలైజర్‌లో విద్యుత్‌రసాయన పద్ధతిలో ద్రవ పొటాషియం లేదా సోడియం ఫార్మేట్‌గా మారుస్తారు. దీన్ని ఎండబెట్టి ఘన పొడిగా చేస్తారు. దాంతో ఇది స్థిరంగా ఉంటుంది. చాలాకాలం పాటు నిల్వ చేసుకోవచ్చు. ఈ పొడిని ఇళ్ల నుంచి పరిశ్రమల అవసరాల వరకూ ఇంధనంగా వాడుకోవచ్చని ఇంజినీర్లు వివరించారు.

## అరుదుగా కనిపించే భారీ నిమ్మకాయలు..

# చూసేందుకు క్యూ కడుతున్న జనాలు!




సాధారణంగా నిమ్మకాయలు ఏ సైజులో ఉంటాయో అందరికీ తెలిసిందే. మహా అయితే బాగా పెరిగితే కోడిగుడ్డు సైజుకి దగ్గరగా ఉండొచ్చు అంతేగానీ బాహుబలి రేంజ్‌లో నిమ్మకాయలు పెరగడం అనేది జరగదు. దబ్బకాయలాంటి నిమ్మజాతి పండ్లు పెద్దగా ఉంటాయి. అవి కూడా మోస్తారుగా ఓ బత్తాకాయ సైజులో ఉంటాయి అంతే!. కానీ ఈ నిమ్మకాయి మాత్రం అన్నింటిని తలదన్నేలా భారీ సైజులో ఉంది. ఎక్కడంటే..?కర్ణాటకలో కొడుగు జిల్లాలోని పలిబెట్ట ప్రాంతానికి చెందిన విజు సుబ్రమణి ఈ భారీ నిమ్మకాయలను పండిస్తున్నారు. వీటిని చూసేందుకు పెద్ద సంఖ్యలో జనం క్యూ కడుతుండటం విశేషం. ఇవి అరుదుగా ఐరోపా వంటి దేశాల్లోనే కనిపిస్తాయని నిపుణులు చెబుతున్నారు. వీటిని ఊరగాయాలు, శీతల పానీయాల తయారీకి ఉపయోగిస్తారని వెల్లడయ్యింది. ఈ మొక్కలు ఆ రైతు వద్దకు ఎలా వచ్చాయంటే..? విజు సుబ్రమణి నాలుగేళ్ల క్రితం మైసూర్ వెళ్లినప్పుడు అక్కడ ఒక మార్కెట్‌లో ఈ విత్తనాలను కొనుగోలు చేశానని తెలిపారు.ఆ తర్వాత వాటిని తన ఇంటి సమీపంలో ఉన్న గార్డెన్‌లో పెంచానని అన్నారు. అయితే పెరిగిన మొక్కలను తీసి కాఫీ తోటలో సాగు చేసినట్లు చెప్పుకొచ్చారు. మూడేళ్లకు ఈ నిమ్మచెట్లు పెరిగి పెద్దవయ్యాయని తెలిపారు. అయితే ఆ చెట్లకు నిమ్మ పువ్వులు, కాయలు గానీ రాలేదు. దీంతో ఇది నిమ్మ చెట్టేనా..! అనే అనుమానం వచ్చింది. ఈలోగా కొద్దిరోజులకే పంట రావడం మొదలైంది. చూస్తుండగానే నిమ్మకాయలు పెద్దగా భారీ పరిమాణంలో కాసాయని చెప్పారు రైలు సుబ్రమణి.సాధారణంగా నిమ్మకాయ 60 గ్రాముల బరువు ఉండి, రెండు నుంచి మూడు అంగుళాల పొడవే ఉంటాయి. ఈ నిమ్మకాయ మాత్రం ఒక్కొక్కటి ఏకంగా 5 కిలోల బరువు ఉండి.. ఆరడగులు వరకు పెద్దగా పెరగడం విశేషం. ఇక్కడ కర్ణాటక రైతు ఆ నిమ్మకాయలను ఆర్గానిక్ పద్ధతిలో పండిస్తున్నట్లు తెలిపారు. ఈ భారీ నిమ్మకాయల వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాల తోపాటు ఔషధ ఉపయోగాలున్నాయని చెబతున్నారు నిపుణులు.

## ఈ ఏబీసీడీ ఆహారంతో

# మీ ఊపిరితిత్తులు కాపాడుకోండి

న్యూఢిల్లీ : భారత్‌లో సరికొత్త కొవిడ్ స్ట్రెయిన్ జేఎన్. 1 సబ్ వేరియంట్ బయటపడటంతో కరోనా కేసులు మళ్లీ ప్రబలుతున్నాయి. బహిరంగ ప్రదేశాల్లో మాస్కులు ధరించడం, చేతులు శుభ్రంగా కడుక్కోవడం వంటి ముందస్తు జాగ్రత్తలతో వైరస్ బారినపడకుండా చూసుకోవడం ముఖ్యమని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం ద్వారా ఇమ్యూనిటీ మెరుగుపరుచుకోవాలని జీవనశైలి నిపుణులు డాక్టర్ అక్షత్ చద్దా చెబుతున్నారు. వైరస్, ఇన్ఫెక్షన్లు దరిచేరకుండా ఊపిరితిత్తుల ఆరోగ్యం బలోపేతం కోసం ప్రభావవంతమైన ఏబీసీడీ ఫుడ్స్ తీసుకోవాలని ఇన్‌స్టా వేదికగా ఆయన వెల్లడించారు. ఊపిరితిత్తుల ఆరోగ్యానికి యాపిల్స్ అద్భుతంగా పనిచేస్తాయని జాన్స్ హాప్కిన్స్ బ్లూంబర్గ్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ చేపట్టిన అధ్యయనం వెల్లడించింది. యాపిల్స్, టమాటాలు, పండ్లలో ఉండే ప్రత్యేక పదార్థం పదేండ్ల కాలంలో లంగ్స్ పనితీరు సహజంగా తగ్గడాన్ని నెమ్మదింపచేసిందని పరిశోధకులు గుర్తించారు. ఇక టానిన్స్, పాలోపెనాల్స్, ఫ్లేవనాయిడ్స్ వంటి యాంటీ ఇన్‌ఫ్లమేటరీ ఏజెంట్స్, విటమిన్ సీ అధికంగా ఉండే ఉసిరి ఆరోగ్యానికి, ఊపరితిత్తుల ఆరోగ్యానికి మెరుగైనదని పలు అధ్యయనాల్లో వెల్లడైంది. ఊపిరితిత్తులకు మేలు చేసే మరో ఆరోగ్యకరమైన కూరగాయగా బీట్రూట్, బ్రకోలి ముందువరసలో నిలుస్తాయి. ఊపిరితిత్తుల సమస్యతో బాధపడే వారిలో బీట్రూట్ జ్యూస్ సప్లిమెంట్స్ తీసుకోవడం ద్వారా వారి ఫిట్‌నెస్ మెరుగుపడిందని యూరోపియన్ రెస్పిరేటరీ జర్నల్‌లో



ప్రచురితమైన తాజా అధ్యయనం పేర్కొంది. క్యారెట్, క్యాబేజీ ఊపరితిత్తుల సామర్థ్యాన్ని పెంచుతాయని పలు అధ్యయనాల్లో వెల్లడైంది. వారానికి ఒకసారి క్యారెట్ తీసుకునే వారికి లంగ్ క్యాన్సర్ ముప్పు తక్కువగా ఉంటుందని ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ ఎపిడెమాలజీలో ప్రచురితమైన అధ్యయనం తెలిపింది. హృద్రోగ, ఊపిరితిత్తుల వ్యాధుల బారినపడే ముప్పు తగ్గించుకునేందుకు పాలకూర, తోటకూర, మెంతికూర వంటి తాజా ఆకుకూరలను అధికంగా తీసుకోవాలి. ఈ పండ్లు, కూరగాయలను ఆహారంలో భాగంగా తీసుకోవడంతో పాటు రోజూ ఉదయాన్నే గోరు వెచ్చని నీటిని తాగాలని డాక్టర్ చద్దా చెబుతున్నారు.

## అత్యాధునిక టెక్నాలజీతో

# రానున్న మెటా ఏఆర్ గ్లాసెస్



న్యూయార్క్ : ఓపెన్‌ఏఐ ఇంటరాక్టివ్ ఏఐ చాట్‌బాట్ చాట్‌జీపీటీని ప్రవేశపెట్టిన అనంతరం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్ ప్రపంచంలో హాట్ డిబేట్‌గా మారింది. గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి టెక్ దిగ్గజాలు తమ సొంత ఏఐ చాట్‌బాట్స్‌ను ప్రవేశపెట్టగా మెటా సైతం ఏఐ రేస్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ ప్రాజెక్టును అంతర్గతంగా ప్రాజెక్ట్ నజారేగా వ్యవహరిస్తారు. మనంస్మార్ట్‌ఫోన్లను ఏమాత్రం ఉపయోగించని రోజులను దృష్టిలో ఉంచుకుని ఈ గ్లాసులను డిజైన్ చేస్తున్నారు. ఏఐ అసిస్టెంట్‌తో పాటు స్మార్ట్ గ్లాసెస్ లాంఛ్ చేయనున్నట్లు ఈ ఏడాది సెప్టెంబర్‌లో మెటా ప్రకటించింది. ఇక ఈ ప్రపంచంలోనే అత్యంతాధుని క టెక్నాలజీతో ఏఆర్ గ్లాసెస్‌ను ప్రవేశపెడతామని మెటా సీటీవో ప్రకటించారు. వినిమయ ఎలక్ట్రానిక్స్ విభాగంలో స్మార్ట్ గ్లాసెస్ అత్యాధునిక టెక్నాలజీతో కూడినవని మెటా సీటీవో ఆండ్రూ బాస్‌వర్త్ పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టును అంతర్గతంగా ప్రాజెక్ట్ నజారేగా వ్యవహరిస్తా రు. మనం స్మార్ట్‌ఫోన్లను ఏమాత్రం ఉపయోగించని రోజులను దృష్టిలో ఉంచుకుని ఈ గ్లాసులను డిజైన్ చేస్తున్నారు. తొలి ప్రొటోటైప్ 2024లో ఆవిష్కరించేందుకు మెటా ఉద్యోగులు కసరత్తు సాగిస్తుండగా, అత్యాధునిక డిజైన్లు 2029 నాటికి సిద్ధమవుతాయని భావిస్తున్నారు. ఈ గ్లాస్‌లు ప్రామాణిక వీడియో కాల్స్‌కు వెలుపల ఇతరుల హాలోగ్రామ్స్‌తో ఇంటరాక్ట్ అయ్యే వెసులుబా టుతో పాటు యూజర్లకు అద్భుతమైన ఎక్స్‌పీరియన్స్ అందిస్తాయని చెబుతున్నారు. ఇక మెటా ఇప్పటికే రేబాన్ సహకారంతో న్యూ స్మార్ట్ గ్లాసెస్‌ను ప్రకటించగా ఇవి మ్యూజిక్ ప్లే చేయడం, ఫొటోలు తీయడం, వీడియోలను రికార్డు చేయడంతో పాటు ఆయా ఈవెంట్స్‌ను నేరుగా ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రా మ్‌లో లైవ్ స్ట్రీమింగ్ చేసే వెసులుబాటు కల్పిస్తాయి.

## 2023లో జేకేలో ఎన్‌కౌంటర్లు ఎన్ని?

# ఎందరు మరణించారు?

ఆర్టికల్ 370ని తొలగించి నాలుగున్నరేళ్లు దాటినా జమ్ముకశ్మ?ర్‌లో ఉద్రిక్తతలు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ ఏడాది ఇప్పటి వరకు జమ్ముకశ్మీర్‌లో 85 మంది ఉగ్రవాదులు, 35 మంది భద్రతా సిబ్బంది, 14 మంది పౌరులు మృతి చెందారు. 2023లో జమ్ముకశ్మీర్‌లో తొమ్మిది ఎన్‌కౌంటర్లు జరిగాయి. వీటిలో ఆరు జమ్మూ డివిజన్‌లో, మూడు కశ్మీర్ లోయలో జరిగాయి. ఈ ఘటనల్లో పలువురు సైనికులు ప్రాణాలు కోల్పోయారు. జమ్మూ డివిజన్‌లో 25 మంది సైనికులు మరణించారు. ప్రధానంగా పూంచ్, రాజౌరి జిల్లాల్లో, కశ్మీర్ లోయలో జరిగిన మూడు ఆపరేషన్లలో తొమ్మిదిమంది సైనికులు ప్రాణాలు కోల్పోయారు. గత మార్చి, జూన్, జూలై, అక్టోబర్‌లలో సైనిక ప్రాణనష్టం జరగలేదు. ఫిబ్రవరిలో ఒక సైనికుడు, ఏప్రిల్, మే, నవంబర్, డిసెంబర్‌లలో ఒక్కొక్కరు చొప్పున ఐదుగురు, సెప్టెంబర్‌లో నలుగురు, ఆగస్టులో ముగ్గురు సైనికులు అమరులయ్యారు. ఈ ఏడాది జనవరిలో ఉత్తర కాశ్మీర్‌లోని కుప్వారా జిల్లాలోని మాచెల్ సెక్టార్‌లోని ఒక ఫార్వర్డ్ ఏరియాలోని లోయలో జారిపడి ఒక జూనియర్ కమిషన్డ్ ఆఫీసర్, ఇద్దరు సైనికులు మరణించారు. ఫిబ్రవరిలో పుల్వామా జిల్లాలోని పొట్గంపొర అవంతిపొర వద్ద జరిగిన ఎన్‌కౌంటర్‌లో హిమాచల్ ప్రదేశ్ సైనికుడు వీరమరణం పొందారు. ఏప్రిల్‌లో పూంచ్ జిల్లాలోని మెంధార్ సబ్ డివిజన్‌లోని భటాధురియన్ ప్రాంతంలో ఉగ్రవాదుల దాడిలో ఐదుగురు ఆర్మీ సిబ్బంది అమరులయ్యారు. ఒక సైనికుడు గాయపడ్డాడు. స్థానికేతర మిలిటెంట్లు యూబీజీఎల్ ఉపయోగించి ఆర్మీ వాహనంపై గ్రెనేడ్‌తో దాడి చేసినట్లు సమాచారం. మేలో జమ్మూ ప్రాంతంలోని రాజౌరీ జిల్లాలోని కంది అటవీ ప్రాంతంలో కార్డన్, సెర్చ్ ఆపరేషన్ సమయంలో ఉగ్రవాదులు జరిపిన పేలుడులో



ఐదుగురు సైనికులు అమరులయ్యారు. ఆగస్టులో దక్షిణ కాశ్మీర్‌లోని కుల్గాం జిల్లాలోని హలాన్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు సైనికులు వీరమరణం పొందారు. సెప్టెంబరులో, రాజౌరిలోని నార్లా గ్రామంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఒక సైనికునితో పాటు ఒక ఆర్మీ శునకం మరణించింది. దక్షిణ కాశ్మీర్‌లోని గాడోల్ కోకెర్నాగ్ ఎన్‌కౌంటర్‌లో కల్నల్, మేజర్‌తో సహా కనీసం ముగ్గురు ఆర్మీ సిబ్బంది మరణించారు. నవంబర్‌లో కలకోట్ రాజౌరిలోని బాజీ మాల్ అటవీ ప్రాంతంలో 30 గంటలపాటు జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు కెప్టెన్లతో సహా ఐదుగురు సైనికులు వీరమరణం పొందారు. డిసెంబరులో పూంచ్‌లోని తన్నమండి సూరంకోట్ రోడ్‌లోని దట్టమైన అటవీ ప్రాంతంలో ఆర్మీ వాహనాలపై ఉగ్రవాదులు మెరుపుదాడి చేయడంతో నలుగురు ఆర్మీ సైనికులు ప్రాణాలు కోల్పోగా, మరో ఇద్దరు గాయపడ్డారు. ఈ ఏడాది ఉగ్రవాదుల దాడుల్లో 11 మంది పౌరులు మరణించగా, ఆర్మీ కస్టడీలో ముగ్గురు మరణించారు. 2023లో ఇప్పటి వరకు 85 మంది ఉగ్రవాదులు హతమయ్యారు.

## పాకిస్తాన్‌లో దయనీయ పరిస్థితులు..

# గుడ్డు ధర ఎంతో తెలుసా?



ఇస్లామాబాద్: దాయాది దేశం పాకిస్తాన్‌లో దారుణ పరిస్థితులు నెలకొన్నాయి. ఆర్థిక సంక్షోభం కారణంగా నిత్యవసర వస్తువుల ధరలు చుక్కలు చూపిస్తున్నాయి. ఇక, పౌష్టికాహారం కోసం ఒక్క గుడ్డును కొనాలన్నా భారీగా ఖర్చు చేయాల్సి వస్తోంది. తాజాగా ఒక్క గుడ్డు ధర రూ. 32?కు చేరుకుంది. దీంతో, గుడ్డు కొనాలంటే పాకిస్తానీలు భయపడిపోతున్నారు. వివరాల ప్రకారం.. పాకిస్తాన్‌లో ధరల పెరుగుదల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాకిస్తాన్‌లో గుడ్డు ధరలు పెరిగాయి. అధికారికంగా డజన్ గుడ్ల ధర ఏకంగా రూ. 360కి చేరుకుంది. ఈ మేరకు పాకిస్తాన్ మీడియా కూడా గుడ్ల ధరలు పెరిగినట్టు నివేదికల్లో పేర్కొన్నాయి. ఇక, 30 డజన్ల గుడ్ల ధర రూ. 10,500 నుంచి రూ. 12,500కు పెరగడంతో ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డజను గుడ్లను రూ. 360కి విక్రయించాలని ప్రభుత్వం చెప్పినప్పటికీ, రిటైల్ వ్యాపారులు రూ. 389కి అమ్ముతున్నారు. ఒక్కో గడ్డు ధర రూ. 32కి చేరుకుంది. సోయాబీన్స్ దిగుమతికి ప్రభుత్వం అనుమతి ఇచ్చినప్పటికీ, ఇంకా నోటిఫికేషన్‌ను జారీ చేయలేదు. మరోవైపు.. ద్రవ్యోల్బణం పెరుగుదల కొనసాగుతున్నట్లు ఆల్ పాకిస్థాన్ బిజినెస్ ఫోరం తెలిపింది. ఆహారం, ఇంధనం ధరలు పెరుగుతున్నాయని పేర్కొన్నది. ముఖ్యంగా, పౌల్ట్రీ ఫీడ్‌లో కీలకమైన అంశంగా గుడ్డు ఉత్పత్తికి సోయాబీన్స్ కీలకం. మరోవైపు.. ధరల పెరుగుదలపై ఏపీబీఫ్(ఆల్ పాకిస్తాన్ బిజినెస్ ఫోరమ్) ప్రెసిడెంట్ సయ్యద్ మాజ్ మహమూద్ కీలక వ్యాఖ్యలు చేశారు. తాజాగా ఆయన మాట్లాడుతూ.. యుఎస్ డాలర్‌తో పోలిస్తే పాకిస్తాన్ రూపాయి (పీకేఆర్) విలువ క్షీణించడం, ఇంధన ఖర్చులు పెరగడం వల్లే ఇలాంటి పరిస్థి తులు ఉన్నాయని చెప్పారు. అంతకుముందు కూడా పాకిస్తాన్‌లో నిత్యవసర వస్తువుల ధరలు భారీగా పెరిగిన విషయం తెలిసిందే. గోధమ పిండి, పెట్రోల్ ధరలు భారీగా పెరిగాయి. ఒకనొక సమయంలో పెట్రోల్, డీజిల్ ధరలు ధరలు రూ. 300 మార్క్ దాటేశాయి.

# ఉక్రెయిన్‌పై 'సూపర్ వెపన్' వాడిన రష్యా..: బ్రిటన్

ఉక్రెయిన్‌పై రష్యా ఓ అత్యాధునిక ఆయుధాన్ని ప్రయోగించినట్టు యూకే రక్షణశాఖ నిఘా వర్గాలు వెల్లడించాయి. ఆ సంస్థ ఇటీవల ఎక్స్ (ట్విటర్)లో పబ్లిష్ చేసిన నివేదికలో ఈ విషయాన్ని ధ్రువీకరించింది. డిసెంబర్ 14వ తేదీన రష్యా వాయుసేన తొలిసారికిల్‌జాయ్ అనే బాలిస్టిక్ మిసైల్‌ను ప్రయోగించింది. ఆగస్టు తర్వాత ఈ ఆయుధాన్ని వాడటం ఇదే తొలిసారి. సెంట్రల్ ఉక్రెయిన్‌లోని వైమానిక స్థావరం లక్ష్యంగా దీనిని ప్రయోగించినట్లు చెబుతోంది. ఈ శీతాకాలంలో రష్యా దళాలు భూతల ఆపరేషన్లను నిలిపివేసి కేవలం క్షిపణి దాడులనే చేపట్టేందుకు ప్లాన్ చేస్తున్నాయని నాటో సెక్రటరీ జనరల్ జేన్స్ స్టొలెన్‌బర్గ్ ఇటీవల ప్రకటించారు. ఉక్రెయిన్‌లోని ప్రధాన మౌలిక వసతులే లక్ష్యంగా ఈ దాడులు జరుగుతాయని చెప్పడం గమనార్హం. రష్యా ఆయుధగారంలోని అత్యంత అధునాతన క్షిపణుల్లో కిల్‌జాయ్ క్షిపణి ఒకటి. అణు వార్‌హెడ్‌ను మోసుకెళ్లగల ఈ క్షిపణి.. 2000 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించగలదని సెంటర్ ఫర్ స్ట్రాటజిక్ అండ్ ఇంటర్నేషనల్ స్టడీస్ పేర్కొంది. కనీసం గంటకు 3,000 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించగలదు. అత్యధికంగా గంటకు 7,673 కిలోమీటర్ల వేగాన్ని అందుకోగలదు. విమానాల నుంచి కూడా దీనిని ప్రయోగించవచ్చు. 2018లో రష్యా అధ్యక్షుడు పుతిన్ ఆవిష్కరించిన ఆరు సూపర్ ఆయుధాల్లో కిల్‌జాయ్ కూడా ఒకటి. ఈ ఆయుధం రష్యా



భవిష్యత్తు వ్యూహాల్లో కీలక పాత్ర పోషించనుందని అప్పట్లో పుతిన్ వెల్లడించారు. శత్రుదేశాలకు చెందిన ఉన్నతశ్రేణి లక్ష్యాలను ఛేదించేందుకు దీనిని ప్రయోగిస్తామని ఆయన వెల్లడించారు. గతేడాది మార్చిలో తొలిసారి ఓ ఆయుధ డంప్‌ను ధ్వంసం చేయడానికి రష్యా దీనిని ప్రయోగించింది. ఈ క్షిపణులను సిరియాలో కూడా మోహరించింది.

## జమ్మూకశ్మీర్‌లో ఉగ్రమూక

# చేతికి చైనా ఆయుధాలు..


జమ్మూకశ్మీర్ లో ఉగ్రవాదులకు చైనా నుంచి సాయం అందుతున్నట్లు దర్యాప్తు బృందాలు గుర్తించాయి. ఇప్పటి వరకూ అమెరికా తయారీ ఎం4 రైఫిళ్లను మాత్రమే ఉగ్రమూక వాడినట్లు గుర్తించారు. తాజాగా ఇక్కడ ఉగ్ర కార్యకలాపాలు నిర్వహించేవారు చైనా తయారీ ఆయుధాలు, బాడీసూట్ కెమెరాలు, కమ్యూనికేషన్ పరికరాలను వినియోగిస్తున్నట్లు తేల్చారు. దీనికి అదనంగా చైనా నుంచి డ్రోన్లు, హ్యాండ్ గ్రనేడ్లు, ఇతర ఆయుధాలు కూడా పాక్ ఆర్మీకి చేరుతున్నాయి. ఈ ఏడాది జమ్మూలో జరిగిన ఉగ్రదాడుల్లో వీటిని వాడినట్లు దర్యాప్తు సంస్థలు గుర్తించాయి. ముఖ్యంగా చైనా సాంకేతికతతో తయారైన స్నైపర్ తుపాకులను ముష్కరులు వినియోగిస్తున్నారు. గత నవంబర్‌లో చొరబాట్లకు యత్నిస్తున్న సమయంలో పాక్ నుంచి ఓ స్నైపర్ కాల్పులు జరిపాడు. దీనికి తోడు ఈ ఏడాది జరిగిన మూడు భారీ ఉగ్రదాడుల్లో కూడా ముష్కరులు చైనా తయారీ బాడీ సూట్ కెమెరాలను వాడినట్లు తేలింది. బీజింగ్ టెక్నాలజీతో పనిచేసే ఎన్‌క్రిప్టెడ్ కమ్యూనికేషన్ల వ్యవస్థలు కూడా వారి చేతిలో ఉన్నాయని ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు చెబుతున్నాయి. తరచూ చైనా నుంచి పాకిస్థాన్‌కు ఆయుధాలు, కెమెరాలు, కమ్యూనికేషన్ పరికరాలు అందుతూనే ఉన్నాయి. వీటిని పాక్ సైన్యం వినియోగించకండా.. పీవోకేలో ఉగ్ర సంస్థలకు చేరవేస్తోంది. చొరబాట్లకు ఈ పరికరాలను వాడుతున్నారు. ఉగ్రవాదం విషయంలో ఉపేక్షించవద్దని ఆర్మీ చీఫ్ మనోజ్ పాండే స్థానిక కమాండర్లకు ఆదేశాలు జారీ చేశారు. ఉగ్రవాదులు నక్కిన గుహలను ధ్వంసం చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం రాజౌరీ–పూంఛ్ ప్రాంతాల్లో కూంబింగ్ ఆపరేషన్ జరుగుతున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా ఇక్కడ ఉన్న దేరా కి గలీ, బుఫ్లియాజ్ ప్రాంతాలపై సైన్యం దృష్టి పెట్టింది. గత కొన్ని రోజులుగా ఇక్కడ ఇంటర్నెట్ సేవలను పూర్తిగా నిలిపివేసింది. నిన్న ఆర్మీ చీఫ్ జమ్మూలోని నగ్రోటాలో ఉన్న వైట్‌నైట్ కోర్ ప్రధాన కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. కశ్మీర్‌లో ఆపరేషన్లపై స్థానిక వైట్‌నైట్ కోర్ ప్రధాన కార్యాలయంలో రక్షణ మంత్రి కూడా రివ్యూ మీటింగ్‌ను నిర్వహించే అవకాశం ఉంది. దీంతోపాటు రాష్ట్ర లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హాతో కూడా సమావేశం కావొచ్చు. ఇటీవల ఉగ్రదాడి తర్వాత ముగ్గురు పౌరుల మరణాలు జమ్మూలో ఆందోళనలకు కారణం అయ్యాయి. దీనికి సంబంధించి ఓ బ్రిగేడియర్ స్థాయి అధికారిని ఇక్కడి బాధ్యతల నుంచి తప్పించి పూంఛ్ బయటకు బదిలీ చేశారు.

# చై- తండేల్, వరుణ్- మట్కాకి అమెజాన్ ప్రైమ్ గండం?

అమెజాన్ ప్రైమ్ వీడియో సంస్థ నిన్న ఒక ఆసక్తికరమైన ఈవెంట్ లో అనేక సినిమాలో సిరీస్ లను ప్రకటించింది.

థియేటర్లలో రిలీజ్ అయిన తర్వాత తమ ఓటీటీలో రిలీజ్ అయ్యే పలు తెలుగు, తమిళ, కన్నడ, హిందీ సినిమాల అనౌన్స్మెంట్స్ తో పాటు తమ దగ్గర మాత్రమే ప్రసారమయ్యే పలు అమెజాన్ ఒరిజినల్స్, వెబ్ సిరీస్ లను కూడా ప్రకటించింది. ఇదే ఇప్పుడు టాలీవుడ్ లో రెండు బడా సినిమాలకు తలనొప్పిగా మారింది. అసలు విషయం ఏమిటంటే ఇప్పటికే తెలుగులో నాగచైతన్య హీరోగా తండేల్, వరుణ్ తేజ్ హీరోగా మట్కా అనే సినిమాలు తెరకెక్కుతున్నాయి. ఇందులో నాగచైతన్య తండేల్ సినిమా విషయానికి వస్తే అనుకోకుండా అంతర్జాతీయ జలాల్లోకి వెళ్లి పాకిస్తాన్ నేవీ చేతుల్లో పడి అనేక ఇబ్బందులు పడి భారతదేశానికి తిరిగి వచ్చిన ఒక యువకుడి కథ. ఇప్పుడు సత్యదేవ్ హీరోగా ఆనంది హీరోయిన్గా అమెజాన్ ప్రైమ్ అనౌన్స్ చేసిన అరేబియన్ కడలి లైన్ కూడా దాదాపు ఇలాగే సాగబోతుందని నిన్న క్లారిటీ ఇచ్చేశారు.

ఇక మరొక పక్క వరుణ్ తేజ్ హీరోగా మట్కా అనే సినిమా తెరకెక్కుతోంది. ఒకప్పటి నిర్మాత, మట్కా కింగ్ గా పేరు తెచ్చుకున్న




రతన్ ఖాత్రి అనే నిర్మాత జీవితం ఆధారంగా ఈ సినిమా తెరకెక్కిస్తున్నట్లు మీడియాకి లీకులు అందాయి. ఆయన నిజానికి ఒక పత్తి వ్యాపారి, ముంబైలో న్యూయార్క్ కాటన్ ఎక్స్చేంజ్ సంబంధించిన ఓపెనింగ్ క్లోజింగ్ ప్రైస్ మీద మట్కా బెట్టింగ్ మొదలుపెట్టాడు. ఇప్పుడు మట్కా కింగ్ పేరుతో తమన్నా ప్రియుడు విజయ్ వర్మ హీరోగా మరొక వెబ్ సిరీస్ తెరకెక్కిస్తున్నట్లు అమెజాన్ ప్రైమ్ వెల్లడించింది. అలా తండేల్, మట్కా సినిమాలకు అమెజాన్ ప్రైమ్ దించబోతున్న రెండు వెబ్ సిరీస్ లోకి లైన్ ఒకటే కావడంతో కాస్త తెలుగు నిర్మాతలకి టెన్షన్ పెట్టించే విషయం అనే చెప్పాలి.

# ఎన్టీఆర్ 'దేవర' అప్డేట్.. జాతరలో క్రేజీ ఫైట్



ఒకవైపు గంగమ్మ జాతర జోరుగా జరుగుతోంది. గంగమ్మ భక్తుడు దేవర భక్తి శ్రద్ధలతో జాతరలో పాల్గొంటున్నాడు. అయితే జాతరలో విలన్లతో ఫైట్ చేయాల్సి వచ్చింది.అంతే.. రఫ్ఫాడించాడు. ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో రూపొందుతున్న 'దేవర' చిత్రంలోని జాతర ఇది. ఎన్టీఆర్ పాత్ర పేరు దేవర.ఈ చిత్రంలో గంగమ్మ జాతర నేపథ్యంలో వచ్చే సన్నివేశాలు ఉన్నాయని తెలిసింది. ఈ జాతర బ్యాక్డ్రాప్‌లోనే భారీ ఫైట్ ఉంటుందట. ఈ జాతర, ఫైట్ సినిమాకే హైలెట్‌గా నిలిచేంత భారీగా ఉంటాయని భోగట్టా. ఈ చిత్రంలో ఉన్న పోరాట సన్నివేశాలన్నీ భారీగా ఉంటాయని తెలిసింది.వాటిలో ముఖ్యంగా నీటి లోపల తీసిన యాక్షన్ సీన్, జాతర బ్యాక్డ్రాప్ ఫైట్ భారీ స్థాయిలో ఉంటాయట. ఈ చిత్రం ద్వారా జాన్వీ కపూర్ తెలుగు తెరకు కథానాయికగా పరిచయం కానున్నారు. రెండు భాగాలుగా రూపొందుతున్న 'దేవర' తొలి భాగం వచ్చే ఏడాది ఏప్రిల్ 5న విడుదల కానుంది.

# 'గేమ్ ఛేంజర్' వాయిదా.. అదే అసలు కారణం?




"ఈ సంక్రాంతికి 'గుంటూరు కారం, సైంధవ్, నా సామి రంగ, ఈగల్, హనుమాన్' తదితర సినిమాలు విడుదల కానున్నాయి. ఐదుగురు నిర్మాతలనూ పిలిచి మాట్లాడాం. రెండు సినిమాల రిలీజ్‌ను వాయిదా వేసుకోవాలని సూచించాం. సంక్రాంతి పోటీలో ఉండకూడదని నా సినిమా 'గేమ్ ఛేంజర్'ను వేసవికి వాయిదా వేశాం. ఎవరైనా రిలీజ్ వాయిదా వేసుకుంటే.. సోలో రిలీజ్ చేసేలా ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ తరఫున చర్యలు తీసుకుంటాం" అని నిర్మాత దిల్ రాజు అన్నారు. హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో జనవరి 21న 'లిటిల్ మ్యుజిషియన్స్ అకాడమీ' సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్ నిర్వహించనుంది.ఈ మేరకు హైదరాబాద్‌లో జరిగిన ప్రెస్‌మీట్‌లో పాల్గొన్న 'దిల్' రాజు సంక్రాంతి సినిమాల గురించి మాట్లాడారు. లిటిల్ మ్యుజిషియన్స్ అకాడమీ గురు రామాచారి మాట్లాడుతూ– "దివంగత గాయకులు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యంగారి ఆశీస్సులతో 1999 లోప్రారంభమైన ఈ అకాడమీ 25 వసంతాలు పూర్తి చేసుకుంటోంది. ఈ సిల్వర్ జూబ్లీ ఉత్సవానికి సారథ్యం వహించాలని డైరెక్టర్ రాఘవేంద్రరావు, నిర్మాత 'దిల్' రాజుగార్లను కోరగానే ఒప్పుకున్నారు" అన్నారు. 'దిల్' రాజు మాట్లాడుతూ– ''నా తొలి సినిమా 'దిల్' నుంచి రామాచారిగారితో పరిచయం ఉంది. ఆ టైమ్‌లో 'లిటిల్ మ్యుజిషియన్స్ అకాడమీ' గురించి చెప్పారాయన. ఈ అకాడమీలో ఉచితంగా సంగీతం నేర్పిస్తున్నారు. అద్దె భవనంలో ఉన్న అకాడమీకి ప్రభుత్వం తరఫున సాయం వచ్చేలా చేయాలనే ఆలోచన ఉంది" అన్నారు.

# త్వరలో సుహాస్ ప్రసన్నవదనం మూవీ..!




సుహాస్ చిన్న చిన్న సినిమాలతో వస్తు హిట్లు కొడుతున్నారు. కామెడియన్గా కెరియర్ ని స్టార్ట్ చేసిన సుహాస్ హీరోగా హిట్లనే అందుకుంటున్నారు తాజాగా వచ్చిన అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్ సినిమా తో హిట్టు కొట్టారు ఇక ఇప్పుడు ప్రసన్నవదనం సినిమాతో సుహాస్ రాబోతున్నారు. అర్జున్ వైకే దర్శకత్వం ఇస్తున్న ఈ సినిమాలో పాయల్ రాధాకృష్ణ హీరోయిన్గా నటిస్తోంది. ఇప్పటికే ప్రేక్షకుల నుండి మంచి రెస్పాన్స్ వచ్చింది. కథను కనుక చూసుకుంటే ఫేస్ బ్లైండ్నెస్ అనే వ్యాధితో బాధపడుతున్న వ్యక్తికి సమస్య ఎదురవుతుంది ఆ సమస్య నుండి అతను ఎలా బయటపడతాడు అనేది మూవీ కథ. అయితే ఈ సినిమాని మే 3న రిలీజ్ చేయబోతున్నట్లు తెలుస్తోంది లిటిల్ థాట్స్ సినిమా అర్హ మీడియా బ్యానర్ పై మణికంఠ జ్యాస్ ప్రసాద్ రెడ్డి టీఆర్ఎస్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు

## స్టార్ హీరో హీరోయిన్లకు చెక్..
# భారీ పారితోషికాలు ఉండవ్!



కాలంతో పాటు సినిమా రూపాంతరం చెందుతోందనడంలో ఎటువంటి సందేహం ఉండదు. జయాపయజాలను బట్టి చిత్ర నటీనటులు, సాంకేతిక వర్గం స్థాయి మారుతూ వస్తోంది. ముఖ్యంగా ఒక చిత్రం హిట్ అయితే అందులో నటించిన హీరో హీరోయిన్లు ఒక్కసారిగా రెమ్యునరేషన్ పెం చేస్తారన్నది తెలిసిన విషయమే.అయితే దీనికి చెక్ పెట్టే పరిస్థితి రానున్నట్లు కనిపిస్తోంది. ఇప్పుడు చాలామటుకు సినిమాను కార్పొరేట్ సంస్థలే ఏలుతున్నాయి. దీంతో పలు పాత చిత్ర నిర్మాణ సంస్థలు తెరమరుగు అవుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో కార్పొరేట్ సంస్థలు స్టార్ హీరో హీరోయిన్లకు చెక్ పెట్టనున్నట్లు సమాచారం.సాధారణంగా స్టార్ హీరో హీరోయిన్లు నటించిన కొన్ని చిత్రాలు బాక్సాఫీస్ వద్ద ఘన విజయాలు సాధిస్తాయి. దీంతో అలాంటి నటీనటులను బాక్సాఫీస్ గాడ్స్‌గా భావిస్తుంటారు. నిజానిజాల మాట అటు ఉంచితే ఇటీవల ఒక హీరో నటిం చిన చిత్రం వసూళ్లు రూ.500 కోట్లు దాటినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ లెక్కలతో అలాంటి స్టార్స్‌కు క్రేజ్ మరింత పెరుగుతుంది. బాక్సాఫీస్ కలెక్షన్స్‌ను బట్టి హీరో హీరోయిన్లు తమ రెమ్యునరేషన్‌ను పెంచుకుంటూ పోతున్నారు.

ఇందుకు కారణం కార్పొరేట్ సంస్థలే!సాటిలైట్, ఓటీటీ సంస్థలు ఇచ్చే డబ్బుతోనే నిర్మాతలు హీరో హీరోయిన్లకు పారితోషికం పెంచేస్తున్నారు. ప్రస్తుతం లేడీ సూపర్ స్టార్‌గా వెలుగొందుతున్న నటి నయనతార కూడా రూ.10 కోట్లకు పైగా పారితోషికాన్ని డిమాండ్ చేస్తున్నారని సమాచారం. అంతేకాకుండా ఈమె తన చిత్రాలకు ప్రమోషన్ కార్యక్రమాల్లో కూడా పాల్గొనేది లేదనే పలు కండిషన్లు పెడుతున్నారు. అయినా కానీ ఆమె మార్కెట్ తగ్గడం లేదు. ఇలాంటి వారికి తాజాగా కార్పొరేట్ సంస్థలు చెక్ పెట్టాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. 20 శాటిలైట్ హక్కులను, ఓటిటీ స్ట్రీమింగ్ హక్కులను ఇకపై అధిక ధరకు చెల్లించరాదని నిర్ణయించుకున్నట్లు తెలిసింది. దీంతో స్టార్ హీరో హీరోయిన్ల పారితోషికం తగ్గే అవకాశం ఉందని ఇండస్ట్రీ వర్గాలు భావిస్తున్నాయి.

# విజయ్ 68వ సినిమాలో కీలకపాత్రలో రమ్యకృష్ణ





ళపతి విజయ్ హీరోగా నటిస్తున్న కొత్త సినిమా షూటింగ్ ప్రస్తుతం జరుగుతోంది. వెంకట్ ప్రభు దర్శకుడు. విజయ్.. తండ్రి కొడుకులుగా ద్విపాత్రాభినయం చేస్తున్నాడు.ఈ క్రేజీ చిత్రాన్ని ఏజీఎస్ సంస్థ నిర్మిస్తోంది. కాగా ఈ చిత్రంలో భారీ తారాగణమే నటిస్తున్నారు. ఇప్పటికే ప్రశాంత్, ప్రభుదేవా, స్నేహ, లైలా, మీనాక్షి చౌదరి, జయరాం, యోగిబాబు, కిచ్చా సుదీప్ తదితరులు కీలకపాత్రలు పోషిస్తుండగా.. ఇప్పుడు మరో ప్రముఖ నటి కూడా జాయిన్ అయింది.ఒకప్పటి స్టార్ హీరోయిన్ రమ్యకృష్ణ.. 'బాహుబలి'లో శివగామిగా చేసిన తర్వాత రెండో ఇన్నింగ్స్‌లో మంచి ఫామ్‌లో ఉంది. ఇప్పుడు విజయ్ కొత్త మూవీలో నటిస్తున్న స్వయంగా ఆమెనే ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ప్రకటించింది. యువన్ శంకర్ రాజా సంగీతాన్ని అందిస్తున్న ఈ చిత్ర షూటింగ్ చైన్నైలో ప్రారంభమై థాయిలాండ్, టర్కీ, హైదరాబాద్‌లో జరిగింది. తదుపరి షెడ్యూల్ క్రిస్మస్ తర్వాత అంటే జనవరి తొలివారంలో ప్రారంభం కానుందని సమాచారం.

## ఆయనతో పోటీపడి నటించానంటున్న పవర్‌స్టార్ హీరోయిన్



అందంగా ఉండేవాళ్లకు అభినయకౌశలం ఉండాలని లేదు. కానీ.. ప్రియాంకకు రెండూ మెండుగా ఉన్నాయి. అందుకే సదరన్ సినిమాలో దూసుకుపోతున్నది ప్రియాంక. తమిళంలో అయితే చేతినిండా సినిమాలే. తెలుగులో పవన్‌కల్యాణ్ 'ఓజీ'లో ప్రియాంకే కథానాయిక. ప్రస్తుతం తాను తమిళంలో నటిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'కెప్టెన్ మిల్లర్'.ఈ సినిమాలో తొలిసారి డీ గ్లామరైజ్డ్ కేరక్టర్ చేస్తున్నది ప్రియాంక. ఈ పాత్ర గురించి ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ 'ఇది పెక్యులర్ సబ్జెక్ట్. ఈ కథలో ఉన్న ప్రతి పాత్రా వైవిధ్యమైనదే. అన్ని పాత్రలూ ఛాలెంజింగ్ రోల్సే. దర్శకుడు అరుణ్ మాథేశ్వరన్ ఎంతో రీసెర్చ్ చేసి తయారు చేసుకున్న కథ ఇది. మూడేళ్ల క్రితమే ఈ కథ రెడీ చేశారాయన. ఓ విధంగా ఆ కథే పాత్రధారులను ఎంపిక చేసుకుంది అనాలి.అందరూ సరిగ్గా సెట్ అయిపోయారు. ముఖ్యంగా ధనుష్‌సార్. ఇందులో ఆయన నట విశ్వరూపాన్ని చూస్తారు. ఆయనతో పోటీపడి నటించే పాత్ర నాది. నా కెరీర్‌లో నిలిచిపోయే పాత్ర అని చెప్పొచ్చు.' అని ఉద్వేగంగా చెప్పుకొచ్చింది ప్రియాంక అరుళ్‌మోహన్.

## నవీన్ మేడారం గురించి నన్నడగొద్దు..
# కళ్యాణ్ రామ్ ఆసక్తికర వ్యాఖ్యలు



నందమూరి కళ్యాణ్ రామ్ హీరోగా డెవిల్ అనే సినిమా తెరకెక్కింది. అభిషేక్ ఆర్ట్స్ బ్యానర్ మీద ఈ సినిమాని అభిషేక్ నామా నిర్మాతగా తొలుత ప్రకటించారు. ఆ సమయంలో నవీన్ మేడారం దర్శకుడిగా ఈ సినిమా తెరకెక్కుతుందని వెల్లడించారు. అయితే ఏమైందో ఏమో తెలియదు కానీ కొద్ది రోజుల క్రితం ఈ సినిమాకి దర్శక నిర్మాత అభిషేక్ నామా అని పబ్లిసిటీ చేయడం మొదలు పెట్టడంతో నవీన్ మేడారం కావాలనే సినిమా నుంచి తప్పించినట్లు ప్రచారం జరిగింది. అయితే ఆ తర్వాత నవీన్ మేడారం కూడా తన సోషల్ మీడియా అకౌంట్స్ ద్వారా సినిమా నుంచి తనను తప్పించడం పట్ల ఆవేదన వ్యక్తం చేసినట్లు కనిపించాడు. అయితే ఆ తర్వాత ఈ విషయం పూర్తిగా చల్లారిపోయింది. సినిమా రిలీజ్ కి దగ్గర పడుతున్న నేపథ్యంలో తాజాగా కళ్యాణ్ రామ్ మీడియాతో ముచ్చటించారు. ఈ సందర్భంగా కళ్యాణ్ రామ్ కి నవీన్ మేడారం గురించి ప్రశ్న ఎదురైంది. అయితే నవీన్ మేడారం గురించి తాను మాట్లాడటం కరెక్ట్ కాదని దానికి కరెక్ట్ సమాధానం అభిషేక్ నామా మాత్రమే ఇవ్వగలరని ఆయన చెప్పుకొచ్చారు. తనకు ముందుగా కథ నేరేట్ చేసింది శ్రీకాంత్ విస్సా అని అభిషేక్ నామా చెప్పడంతోనే తాను సినిమా ఒప్పుకున్నారని కళ్యాణ్ రామ్ చెప్పుకొచ్చాడు. ఇక ఈ విషయంలో తాను మాట్లాడేది ఏమీ లేదని ఎందుకంటే దీనికి అభిషేక్ నామా మాత్రమే కరెక్ట్ సమాధానం చెప్పగలడు అని కళ్యాణ్ రామ్ చెప్పుకొచ్చాడు. సంయుక్త మీనన్ హీరోయిన్ గా మాళవిక నాయర్ కీలక పాత్రలో నటించిన ఈ సినిమా డిసెంబర్ 29వ తేదీన ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. 1942వ సంవత్సరంలో జరిగిన పీరియాడిక్ కథగా చెబుతున్న ఈ సినిమా మీద ట్రైలర్ రిలీజ్ అయినప్పటి నుంచి అంచనాలు పెరుగుతున్నాయి.

# రకుల్ ప్రీత్‌కు శాంటా క్లాజ్ ఇచ్చిన బహుమతి ఏంటో తెలుసా?



'శాంటా నాకిచ్చిన బహుమతి నువ్వు. నీ నవ్వు, నీ జాలిగుణం.. నీ మంచితనం, నీ ప్రేమ నాకు వరం. హ్యాపీ బర్త్‌డే బేబీ.. ఇకనుంచి ప్రతి రోజూ నువ్వు కోరుకున్నవన్నీ సమృద్ధిగా నీకు దొరకాలి. హ్యాపీ క్రిస్మస్..' అంటూ పోస్ట్ పెట్టింది రకుల్‌ప్రీత్‌సింగ్. క్రిస్మస్ రోజునే తన ప్రియుడు జాకీ భగ్నానీ పుట్టినరోజు కూడా కావడంతో తన ప్రియబాంధవుడికి తన సోషల్‌మీడియా ద్వారా అక్షరాలతో ప్రేమను కురిపించేసింది రకుల్ ప్రీత్. ఈ సందర్భంగా అభిమానులు అడిగిన ప్రశ్నలకు కూడా ముద్దు ముద్దు సమాధానాలిచ్చేసింది. 'మా ప్రేమకు రెండేళ్లు. క్రిస్మస్‌రోజునే తను పుట్టాడు. ఇదేరోజు సరిగ్గా రెండేళ్ల క్రితం మాలో ప్రేమ చిగురించింది.

# రాజస్థాన్ వెళ్లనున్న బాలయ్య



1986లో వరుసగా ఆరు బ్లాక్‌బాస్టర్లు ఇచ్చి సిక్సర్ కొట్టారు బాలకృష్ణ. ఇది ఇప్పటికీ చెరగని రికార్డు. వరుసగా ఆరు హిట్లు చాలామంది హీరోలకున్నా.. ఒకే ఏడాదిలో ఆరు హిట్లు మాత్రం నేటి హీరోల్లో బాలయ్యకు మాత్రమే సొంతం. ఇప్పుడు వరుసగా అఖండ, వీరసింహారెడ్డి, భగవంత్‌కేసరి.. మూడు బ్లాక్‌బాస్టర్లు.. బాలయ్య స్థాయి హీరోలెవ్వరికీ ఈ పదేళ్లల్లో ఈ రికార్డ్ లేదు. త్వరలో నాలుగో సినిమా రాబోతున్నది. 'ఎన్‌బీకే 109' వర్కింగ్ టైటిల్‌గా రూపొందుతోన్న ఈ చిత్రానికి కె.ఎస్.రవీంద్ర(బాబి) దర్శకుడు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై ఎస్.నాగవంశీ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. వరుసగా మూడు విజయాల తర్వాత బాలయ్య చేస్తున్న సినిమా కావడం, మెగాహిట్ 'వాల్తేరు వీరయ్య' తర్వాత బాబీ చేస్తున్న సినిమా కావడంతో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమా అప్‌డేట్ కోసం అభిమానులు ఆతృతగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో దర్శకుడు బాబీ ఈ సినిమాపై ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. 'ఈ సినిమా ఎలా ఉంటుంది? అంటూ అభిమానులు అడుగుతున్నారు. వాళ్లకు నేను చెప్పేది ఒక్కటే. ఈ సినిమా నెక్స్ట్ లెవల్లో ఉంటుంది. ఇందులో కొత్త బాలయ్యను చూస్తారు. ఊటీలో ఓ భారీ యాక్షన్ షెడ్యూల్ పూర్తి చేశాం. నెక్స్ట్ షెడ్యూల్ రాజస్థాన్‌లో చేయనున్నాం. మిగతా వివరాలు వచ్చే ఏడాదిలో చెప్తా' అన్నారు దర్శకుడు బాబీ.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**